RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

LGTV

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,261 | పేజీలు -12 | గురువారం -23 - జూలై - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## ఢిల్లీలో హైటెన్షన్..

### ప్రధాని ఇంటి ముందు రాహుల్, ప్రియాంక ధర్నా




పార్లమెంట్ నుంచి ప్రధాని ఇంటికి పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ నేతలు

ప్రధాని నివాసం ముట్టడికి యత్నం అడ్డుకున్న పోలీసులు

ప్రధాని నివాసం ముందు బైఠాయించిన కాంగ్రెస్ అగ్రనేతలు

## కేంద్రమంత్రికి రాజీనామా లేఖ రాయడం రాదేమో!

### - మహువా మొయిత్రా ఎద్దేవా




నీట్ వివాదంపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై మహువా మొయిత్రా ఆగ్రహం

రాజీనామా లేఖ రాయడం రాదేమోనని ఎక్స్‌లో ఎద్దేవా

ఢిల్లీ,: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బహుశా రాజీనామా లేఖ రాయడం కూడా తెలియదేమోనంటూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)

## మళ్లీ ఢిల్లీ బాట పట్టిన రైతులు..

### శంభూ సరిహద్దులో అడ్డుకున్న పోలీసులు




ఢిల్లీ,: ఇప్పటికే కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు, ఆందోళనలతో దేశ రాజధాని ఢిల్లీలో హైఅలర్ట్ కొనసాగుతోంది. ఈ తరుణంలో పంజాబ్ నుంచి వందలాది మంది రైతులు ఢిల్లీ దిశగా రావడం కలకలం రేకెత్తించింది. దీంతో వారిని నగర సరిహద్దుల్లో శంభూ వద్ద హర్యానా పోలీసులు అడ్డుకున్నారు.




## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి




హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో

## ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దు: కవిత

- ★ కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది..
- ★ ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి అందత
- ★ హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఆ కమిటీకి సూచించారు
- ★ 1969 ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కూడా ఇందులో చేర్చాలని గుర్తింపు కమిటీకి స్పష్టం
- ★ గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు




హైదరాబాద్,: ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి అందజేశారు. మంగళవారం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి కార్యాలయంలో ఉద్యమకారుల ఎంపిక కమిటీ సమావేశం అయింది. ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగిన తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటం, గౌరవించటం కోసం కమిటీ ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు.

## విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ

పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన

పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్

నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ

ఢిల్లీ,: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని







## నీట్ లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరం: రఘునందన్ రావు

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై సీబీఐ దర్యాప్తు వేగంగా జరుగుతోందన్న రఘునందన్ రావు

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు




విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్

ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య

విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు

విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత

ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స




యలమంచిలి నియోజకవర్గంలో పంచదార్ల కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

- దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం



అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలోభాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

## 'బట్టలు పెట్టి పట్టాలిస్తా'..

### మంగళగిరిలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్




మంగళగిరిలో ఇచ్చిన ప్రధాన హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్

'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమంలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమికి శాశ్వత హక్కులు

మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న మంత్రి

డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి వేగవంతం అవుతుందన్న భరోసా

అమరావతి,: ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని నెరవేరుస్తూ, 'బట్టలు పెట్టి పట్టాలిస్తా' అన్న మాటను నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో 'మన ఇల్లు – మన లోకేశ్' కార్యక్రమం

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా: అంబటి రాంబాబు




- గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటి
- ఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణ
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్న

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ,: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు




తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో హైటెన్షన్..
### ప్రధాని ఇంటి ముందు రాహుల్, ప్రియాంక ధర్నా

ఢిల్లీ,: నీట్ పేపర్ లీక్ వ్యవహారం, విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మంగళవారం ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్, దీపేందర్ హుడా, డీకే శివకుమార్, రాజా వారింగ్‌తో పాటు పలువురు నేతలు పాదయాత్రగా ప్రధాని నివాసం లోక్ కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. దీంతో అక్కడ భారీగా పోలీసులను మోహరించి వారిని అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ నేతలు అక్కడే ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతమంది కాంగ్రెస్ ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండానే ర్యాలీ చేపట్టారని పోలీసులు చెబుతుండగా, ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ ధర్నాలో నేతలు ప్లాస్టిక్ ట్యాగ్ లతో చేతులను కట్టేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులపై జరిగిన దాడికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని, యువత భవిష్యత్తును నాశనం చేసినందుకు మోదీ, హోంమంత్రి అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా లేదని, తమ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటోందని ఆరోపించారు. అలాగే సోమవారం ఆందోళనలో గాయపడిన విద్యార్థులను రాహుల్, ప్రియాంక గాంధీ ఆర్ఎంఎల్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## కేంద్రమంత్రికి రాజీనామా లేఖ రాయడం రాదేమో!
### - మహువా మొయిత్రా ఎద్దేవా

ఢిల్లీ,: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బహుశా రాజీనామా లేఖ రాయడం కూడా తెలియదేమోనంటూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నీట్-యూజీ 2026 పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో, మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల నిరసనలు మిన్నంటుతున్న తరుణంలో ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "బహుశా విద్యాశాఖ మంత్రికి రాజీనామా లేఖ ఎలా రాయాలో తెలియదేమో. ఆరెస్సెస్ కేవలం క్షమాపణ పిటిషన్లు రాయడం మాత్రమే నేర్పిస్తుంది" అని మహువా మొయిత్రా సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కేంద్ర మంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, కార్యకర్తలు తమ ఆందోళనలను కొనసాగిస్తున్నారు. నీట్ పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించినప్పటికీ, విద్యార్థుల ఆగ్రహం చల్లారలేదు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహించి మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇదే డిమాండ్‌తో చేపట్టిన నిరాహార దీక్ష నేటికి 24వ రోజుకు చేరుకుంది. సోమవారం నాడు నిరసనకారులు పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకుని లాఠీఛార్జి చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## మళ్లీ ఢిల్లీ బాట పట్టిన రైతులు..
### శంభూ సరిహద్దులో అడ్డుకున్న పోలీసులు

మొదటి పేజి తరువాయి

దీంతో వారిని నగర సరిహద్దుల్లో శంభూ వద్ద హర్యానా పోలీసులు అడ్డుకున్నారు. వారు అక్కడే బైఠాయించి ధర్నా చేపట్టారు. భారత్-అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నిర్వహించనున్న 'కిసాన్ మహాపంచాయత్'లో పాల్గొనేందుకు వారు ఢిల్లీకి బయలుదేరారు. తమను ఢిల్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని రైతు సంఘాలు మండిపడ్డాయి. హర్యానా పోలీసులు పంజాబ్ భూభాగంలోనే బారికేడ్లు ఏర్పాటు చేశారని, దీనిపై పంజాబ్ ప్రభుత్వం కూడా మౌనం పాటిస్తోందని బీకేయూ షహీద్ భగత్ సింగ్ నేత తేజ్‌వీర్ సింగ్ ఆరోపించారు. మరోవైపు హర్యానాలోని అంబాలా, కురుక్షేత్ర తదితర ప్రాంతాల రైతులు మాత్రం ఢిల్లీకి చేరుకున్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న వాణిజ్య ఒప్పందం వల్ల భారత వ్యవసాయం, పాడి పరిశ్రమకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా వ్యవసాయ, పాల ఉత్పత్తులకు భారత మార్కెట్‌ను తెరిస్తే కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించి, రైతులు, పాల ఉత్పత్తిదారులు, చిన్న వ్యాపారులతో సంప్రదింపులు జరపకుండానే ఎలాంటి ఒప్పందంపైనా సంతకం చేయొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

హైదరాబాద్, : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏడు మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి
### బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను నేరుగా సందర్శించాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యమిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. మరొక వైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

## నీట్ లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరం: రఘునందన్ రావు

హైదరాబాద్, : నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరమని, అయితే ఈ అంశంపై ఇప్పటికే సీబీఐ దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. నీట్‌తో పాటు ఏ ప్రజా సమస్యపై అయినా పార్లమెంట్‌లో సమగ్రమైన సమాధానం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే పార్లమెంట్ సమావేశాలు కేవలం నిబంధనల ప్రకారమే సాగుతాయని, విపక్షాల ఆలోచనలకు అనుగుణంగా జరగవని తేల్చిచెప్పారు. జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి ఫొటోలు దిగాలనే ఉద్దేశంతోనే విపక్షాలు సభను వాయిదా వేయిస్తున్నాయని ఆయన విమర్శించారు. సభా నిబంధనల ప్రకారం నీట్ అంశంపై చర్చించేందుకు స్పీకర్ అంగీకరించినప్పటికీ, జీరో అవర్‌ను రద్దు చేసి ఇప్పుడే చర్చ పెట్టాలంటూ విపక్షాలు పట్టుబట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహించి ఫలితాలు కూడా వెల్లడించామని గుర్తుచేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో చట్టసభను ముట్టడిస్తామంటే ఏ ప్రభుత్వమైనా భద్రత దృష్ట్యా నిరసనకారులను అడ్డుకుంటుందని, దానిని వివాదం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. అలాగే అయోధ్య విరాళాల చోరీ ఉదంతంతో బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఈ చోరీ కేసుపై సిట్ లోతుగా విచారణ జరుపుతోందని తెలిపారు. ఆలయంలో పనిచేసే ఒక వ్యక్తి దురాశతో చేసిన తప్పును తీసుకొచ్చి ఒక పార్టీకి ఆపాదించడం దుర్మార్గమని మండిపడ్డారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు రాబోతున్నందునే, రాజకీయ లబ్ధి కోసం విపక్షాలు బీజేపీపై లేనిపోని ఆరోపణలు గుప్పిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'..
### కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

హైదరాబాద్, : నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో 'జెన్-జెడ్' ఉద్యమం తప్పదని తాను పదినెలల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

అమరావతి,: అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలంలోని పంచదార్ల గ్రామంలో ఉన్న ఫణిగిరి కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారంటూ వైసీపీ నేతలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 'ఛలో పంచదార్ల' పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివచ్చి పంచదార్ల కొండలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... పంచదార్ల కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి ఈ కొండలను దారుణంగా దోపిడీ చేస్తున్నారని, ఇది చిన్న చిన్న వ్యక్తులు చేస్తున్న అక్రమ మైనింగ్ కాదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నిత్యం సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి పెద్దలకు కళ్లు ఉంటే ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను వచ్చి చూడాలి. ఈ ధర్మ పోరాటం ప్రజా ఉద్యమంలా మారకముందే జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. పంచదార్ల కొండల దోపిడీపై తాము ప్రశ్నిస్తుంటే కూటమి నేతలు ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. పవిత్రమైన కొండలను దోచుకుంటున్న కూటమి నేతలకు ఆ దేవుడి పాపం తప్పక తగులుతుందని, శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రేపటి కల్లా పంచదార్ల కొండపై మైనింగ్ వాహనాలు కనిపిస్తే అక్రమ మైనింగ్ ఆపే వరకు నడిరోడ్డుపైనే ధర్నాలు చేస్తామని, ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని బొత్స స్పష్టం చేశారు.

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా: అంబటి రాంబాబు

అమరావతి,: గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గల్లా మాధవిపై తాను చేసిన ఆరోపణలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవి స్వయంగా ఈ వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పరువునష్టం దావా వేస్తానని చెబుతున్న సోదరి మాధవికి, నిరభ్యంతరంగా దావా వేసుకోవచ్చని తాను సవాల్ విసురుతున్నానని, ఎలాంటి న్యాయపరమైన దావానైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. మహిళపై దాడి జరిగిన వెంటనే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మాధవి నేరుగా ఫోన్ చేసి చెప్పడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోకుండా ఉపేక్షించారని ఆరోపించారు. గుంటూరు నడిరోడ్డుపై ఒక మహిళను వివస్త్రను చేయడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే మాధవినేనని, ఒక టీడీపీ నేత ఒక మహిళ బట్టలిప్పదీసి కూర్చోబెట్టడం అత్యంత దారుణమైన విషయమని మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఒక మహిళకు రాగా, ఆమె వాటిని అందరికీ పంపించిందని, కానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చేస్తూ ఆమె సెల్ ఫోన్‌ను లాక్కున్నారని అంబటి తెలిపారు. ఆ వీడియోలు బయటకు రాకపోతే అసలు పోలీసులు కేసే నమోదు చేసేవారు కాదని దుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

## 'బట్టలు పెట్టి పట్టాలిస్తా'..
### మంగళగిరిలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి



మంగళగిరిని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది పేదలకు శాశ్వత భూహక్కు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా తమ ఇళ్లు, స్థలాలను ఎవరైనా లాక్కుంటారేమోనన్న భయంతో బతికిన ప్రజలకు ఈ రోజుతో ఆ భయం తొలగిపోయింది. కూటమి ప్రభుత్వం మీకు శాశ్వత హక్కును కల్పిస్తోంది. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఈ భూమి ఇకపై మీ సొంతం. అవసరాలకు బ్యాంకులో పెట్టి రుణం కూడా తీసుకోవచ్చు" అని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని చెప్పానని, ఈ రోజు ఆ హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "కొడుకును గెలిపించుకోలేకపోయావని మా నాన్నను కూడా అవమానించారు. కానీ, ఐదేళ్లు మీ మధ్యే ఉండి మీ మనసు గెలుచుకోవాలని నిర్ణయించుకున్నా. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలలో ఒకటి ఇచ్చి నన్ను గెలిపించారు. మీరిచ్చిన ఈ బలమే నన్ను ముందుకు నడిపిస్తోంది" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ అన్నారు. 'రూ.4 వేల పింఛను', 'తల్లికి వందనం', 'అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ' వంటి హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా పూర్తిగా చక్కబడలేదని, రూపాయి ఆదాయానికి రూ.1.40 పైసల ఖర్చు ఉందని, అయినప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీల డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని లోకేశ్ పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధుల కేటాయింపు వంటి అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచిన పవన్ కల్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని, ఈ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దు: కవిత

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటం, గౌరవించటం కోసం కమిటీ ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1969 ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కూడా ఇందులో చేర్చాలని గుర్తింపు కమిటీకి స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో జైల్లో ఉన్న వారు, ఎఫ్ఐఆర్‌లు, ఛార్జిషీట్లు నమోదైన వాళ్ల విషయంలో ఆలస్యం చేయకుండా గుర్తించాలని వివరించారు. ప్రాపర్టీ లాస్, డిసబులిటీ, పోలీస్ అట్రాసిటీ అనుభవించిన వాళ్లను వెంటనే గుర్తించాలని పేర్కొన్నారు. పది సార్లు లాఠీ దెబ్బలు తిన్న వాళ్లకు కూడా వెంటనే గుర్తించాలని కవిత చెప్పారు. ఉద్యమంలో ఉద్యోగం పోయిన వాళ్లకు మేలు చేయాలని గవర్నమెంట్ ఆర్డర్ కూడా ఉందని గుర్తు చేశారు. కొన్ని చోట్ల ఉద్యమంలో పాల్గొన్న వాళ్ల డీలర్ షిప్‌లను రద్దు చేయించారని తెలిపారు. వాళ్లందరీ విషయంలో కమిటీ మానవతా దృక్పథంతో ఆలోచించాలని కోరుతున్నానని చెప్పారు. ఉద్యమకారులు ఎవరైనా చనిపోతే మొదటి ప్రయారిటీ వాళ్ల భార్య, లేదంటే వాళ్ల పిల్లలు, తల్లిదండ్రులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ స్కీమ్ పెట్టిన సరే స్కామ్ అవుతుందని.. ఈ నేపథ్యంలో అలా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గుర్తింపు కమిటీకి కవిత సూచించారు. జార్ఖండ్‌లో ఉద్యమకారులకు వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా అక్కడ పర్మినెంట్ కమిటీ ఉందని.. వీలు అయితే ఇక్కడ కూడా అలాంటిదే ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. గోవా, దాద్రా నగర్ హవేలి, బిహార్, యూపీ, మహారాష్ట్రల్లో ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తున్నారని వివరించారు. వాటిని అన్నింటిని స్టడీ చేస్తే సరిపోతుందని అన్నారు. రూల్ పొజిషన్, చట్టబద్ధత అంటూ సమయం వృథా చేయవద్దని గుర్తింపు కమిటీకి సూచించారు. ఈ సమావేశానికి జర్నలిస్టులు, డాక్టర్లు, న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.

## ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
### రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఢిల్లీ,: నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి. చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## తిరిగి వస్తామంటే వారిని చేర్చుకోను
### - పార్టీ వీడిన నేతలకు మమత నో ఎంట్రీ బోర్డు

ఢిల్లీ,: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు 'ఇండియా' కూటమిలోని పక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. కోల్‌కతాలో మంగళవారం ఓ కార్యక్రమంలో మమత బెనర్జీ మాట్లాడారు. లౌకికవాదాన్ని, సమాఖ్య స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలనను కాపాడుకోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విపక్ష కూటమిలోని పార్టీలు విభేదాలను పక్కన పెట్టి ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని వీడిన ద్రోహులను ఎప్పటికీ తిరిగి చేర్చుకోబోమని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. "పార్టీని వీడుతున్న వారికి నేను ఒక్కటే చెబుతున్నాను. బీజేపీకి మద్దతుగా నిలవాలనుకుంటే నేరుగా ఆ పార్టీలోనే చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నాను. ఎంత ఎక్కువ మంది వెళ్లిపోతే నాకు అంత సంతోషం. ఆయా స్థానాలను యువ నాయకులతో భర్తీ చేస్తాను" అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

## నిరసనల మధ్య బర్గర్ వివాదం..
### అధికార ప్రతినిధిపై కాక్రోచ్ జనతా పార్టీ వేటు

ఢిల్లీ,: యువజన ఉద్యమ పార్టీగా గుర్తింపు పొందిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), తమ అధికార ప్రతినిధి విజేత దహియాపై క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆయన ప్రవర్తన తీవ్ర వివాదాస్పదం కావడంతో, పార్టీ ఆయనపై వేటు వేస్తూ మంగళవారం నిర్ణయం తీసుకుంది. దహియాను తక్షణమే అన్ని అధికారిక బాధ్యతల నుండి తొలగిస్తున్నట్లు పార్టీ స్పష్టం చేసింది. 'నీట్' పరీక్షల్లో నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై జవాబుదారీతనం వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సోనమ్ వాంగ్‌చుక్ వంటి ప్రముఖులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టగా, అదే నిరసన స్థలికి సమీపంలో దహియా బర్గర్ తింటూ కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై వివరణ కోరగా, తాను ఎన్నికైన ప్రతినిధిని కానని, కేవలం స్వచ్ఛందంగానే ఉద్యమంలో పాల్గొంటున్నానని, తానెవరికీ బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆయన సమాధానమివ్వడం మరింత వివాదానికి దారితీసింది. ఈ ఉదంతంపై సీజేపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. దహియా ప్రవర్తన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, అది పార్టీ విలువలకు, ఉద్యమ సిద్ధాంతాలకు విరుద్ధమని 'ఎక్స్' వేదికగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. క్లిష్ట సమయాల్లో సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం ఆయనలో పూర్తిగా లోపించిందని పార్టీ ఘాటుగా వ్యాఖ్యానించింది.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

గురువారం - 23- జూలై - 2026

## లింగంపల్లిలో చిక్కిన బాల దొంగలు.. 7 ద్విచక్ర వాహనాల స్వాధీనం

చందానగర్‌తో పాటు నాలుగు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో వరుస చోరీల ఛేదన

ఇద్దరు బాల నేరస్థులు జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరు



శేరిలింగంపల్లి, జూలై 21 ( లోకల్ గైడ్ ): వరుసగా ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తూ పోలీసులకు సవాల్‌గా మారిన ఇద్దరు బాల నేరస్థులను చందానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని ఏడు చోరీ కేసులను ఛేదించారు. చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 628/2026కు సంబంధించిన దర్యాప్తులో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. లింగంపల్లిలో పోలీసులకు చిక్కిన బాల నేరస్థులుమంగళవారం తెల్లవారుజామున లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బాల నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చందానగర్, ఐడీఏ బొల్లారం, జగద్గిరిగుట్ట, మియాపూర్, బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మొత్తం ఏడు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు అంగీకరించారు. వారి ఒప్పుకోలు, చూపిన ప్రదేశాల ఆధారంగా చోరీకి గురైన ఏడు వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత కేసులను పోలీసులు ఛేదించారు. దర్యాప్తు బృందానికి ఉన్నతాధికారుల అభినందనలునిందితులను ఎల్‌బీనగర్‌లోని జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరచి ఆబ్జర్వేషన్ హోమ్‌కు తరలించాలని కోరుతూ నివేదిక సమర్పించారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వి. జనయ్య ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన బృందంలోని కానిస్టేబుళ్లు ప్రభాకర్, ఆది శ్రీనివాస్, గోపీకృష్ణ, రాజు నిందితులను గుర్తించి పట్టుకోవడంతో పాటు చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు. వారి సేవలను ఉన్నతాధికారులు అభినందించారు.ద్విచక్ర వాహన యజమానులు వాహనాలను సురక్షిత ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని, హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు భద్రతా తాళాలు తప్పనిసరిగా వినియోగించాలని చందానగర్ పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

కేంద్ర వైఖరికి నిరసనగా 'ఛలో లోక్ భవన్'...

పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులు, విద్యార్థి లోకానికి పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీ జంతర్ మంతర్ లో విద్యార్థులపై లాఠీ ఛార్జీకి నిరసనగా శాంతి యుత మార్గంలో ప్రశ్నిస్తే ఆయనపై దాడి చేసి గాయపరిచి,నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం భయటపడ్డ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టడానికి మరియు రాహుల్ గాంధీ అరెస్ట్‌కు నిరసనగా టిపిసిసి ఆధ్వర్యంలో 'ఛలో లోక్ భవన్' పిలుపునిచ్చినట్లు మంత్రి తెలిపారు."ప్రశ్నించే గొంతుకలను అరెస్టులతో ఆపలేరు. రాహుల్ గాంధీ గారి వెనుక దేశ ప్రజలందరూ ఉన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావలసిన సమయం ఇది." అని అన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,విద్యార్థి లోకం ఛలో లోక్ భవన్ నిరసన కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు.రిపోర్టర్లకు ముఖ్య గమనికలోకల్ గైడ్ మేనేజ్‌మెంట్‌రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరయ్యాయి. కొన్ని జిల్లాల్లో మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. అవి కూడా అతి త్వరలో అందుబాటులోకి వస్తాయి.

**జిల్లా ఇన్‌చార్జ్‌లు / జిల్లా రిపోర్టర్లకు సూచనలు:**

మీ పరిధిలోని అన్ని మండలాలకు వెంటనే మండల రిపోర్టర్ల నియామక ప్రక్రియను ప్రారంభించి, వారం రోజులలోపు పూర్తి చేయాలి.అర్హత, పనితీరు ఆధారంగా మండల రిపోర్టర్లకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు మేనేజ్‌మెంట్ ప్రయత్నిస్తుంది. అవసరమైతే లోకల్ గైడ్ పత్రికలో, అవకాశం కల్పించే ప్రయత్నం చేస్తాము.ప్రస్తుతం అక్రిడిటేషన్ సమయం కావడంతో, త్వరగా రిక్రూట్‌మెంట్ పూర్తి చేస్తే రిపోర్టర్లు సంస్థతో దీర్ఘకాలం కొనసాగేందుకు అవకాశం ఉంటుంది.ప్రతి జిల్లాలో నియోజకవర్గ,రిపోర్టర్ మండల రిపోర్టర్, టౌన్ రిపోర్టర్, రూరల్ రిపోర్టర్, కార్పొరేట్ రిపోర్టర్ తదితర ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలి.జిల్లా రిపోర్టర్లు తమ పరిధిలోని మండల రిపోర్టర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి.

**న్యూస్ బాధ్యతలపై ముఖ్య సూచన:**

మండల రిపోర్టర్ లేదా జిల్లా పరిధిలోని ఏ రిపోర్టర్ వార్తలో పొరపాటు చేసినా, వివాదాస్పద వార్త పంపినా, అసంపూర్ణ సమాచారం ఇచ్చినా, దానికి జిల్లా రిపోర్టరే పూర్తి బాధ్యత వహించాలి.ప్రతి వార్తను కనీసం రెండుసార్లు పరిశీలించి, తప్పులు సరిదిద్దిన తర్వాత మాత్రమే స్టేట్ డెస్క్‌కు పంపాలి.

**ముఖ్య సమాచారం:**

వచ్చే నెల నుంచి జిల్లా వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించబడతాయి. అందువల్ల ఈ వారం రోజులలోపే మండల రిపోర్టర్ల నియామకాన్ని పూర్తి చేసి మేనేజ్‌మెంట్‌కు నివేదించాలి.ఇట్లు,సి.హెచ్. రాం రెడ్డి ఎడిటర్, లోకల్ గైడ్ డైలీ

## రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్య స్ఫూర్తిపై బీజేపీ ప్రభుత్వం చేసిన దాడి -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




లోకల్ గైడ్. ఖమ్మంలోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ౘ పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని, ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడమేనని అన్నారు.ప్రతిపక్షం ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం, విమర్శిస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం బీజేపీ పాలనలో నిత్యకృత్యంగా మారిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలను గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం, నిరంకుశ ధోరణితో వ్యవహరించడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు.దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని, ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## పార్లమెంట్ వద్ద.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరసన గళం




లోకల్ గైడ్. ఖమ్మం నీట్ పరీక్షల అవకతవకులకు బాధ్యత వహిస్తూ.. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలంటూ డిమాండ్. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నల్ల దుస్తులతో నినదించిన రామసహాయం రఘురాం రెడ్డి గారు ఇండియా కూటమి ఎంపీలతో కలిసి.. హోరు.

## మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం తుంబూరు దయాకర్ రెడ్డి

విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుతో కేంద్రప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపాటు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్

ఏదులాపురంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



ఏదులాపురం మున్సిపాలిటీ : లోకల్ గైడ్ :పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరఫున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ



నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీపై పోలీసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. అరెస్టులకు, అక్రమ కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జి, రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను దేశ ప్రజలు సహించరు: కన్నెబోయిన గోపి యాదవ్

శాంతియుత నిరసనలపై పోలీసు చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం: అంబటి వెంకటేశ్వరరావు



చింతకాని:లోకల్ గైడ్ :ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలను అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ మాట్లాడారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్ణయించే పోటీ పరీక్షల్లో పారదర్శకత లేకపోవడం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని అన్నారు. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా ప్రశ్నిస్తున్న విద్యార్థులపై లాఠీచార్జికి పాల్పడడం, వారికి అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు నిర్వహించడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలను బలవంతంగా అడ్డుకోవడం, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమన్నారు. రాజకీయ విభేదాలను అణచివేతతో కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.అనంతరం మడుపల్లి భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ ఉద్యమం మరింత బలోపేతమవుతుందని, ప్రజల సంపూర్ణ మద్దతుతో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని అన్నారు.ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను, రాహుల్ గాంధీ అరెస్టును, కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి ఉద్యమానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు కొప్పుల గోవిందరావు, అబ్దుల్ నవి, చింతకాని దేవాలయ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, కంచం కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బసవయ్య, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమూర్తి రామకృష్ణ, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కె కాసిం, మండల ఎస్ఐఆర్ ఇన్‌చార్జి తిరుపతి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లికొండ రామారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వనం చెన్నప్ప, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కె పాషా, పంది మురళీకృష్ణ, నెల్లూరి కోటేశ్వరరావు, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.కె. అబ్దుల్ మసీద్, నాగులవంచ దేవాలయ మాజీ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, కొర్లపాటి అంజి, తడికమళ్ల రమేష్, చిర్ర సుబ్బయ్య, మడుపల్లి శ్రీనివాసరావు, జాడ సుధాకర్, బొర్రా శేషగిరి, పగడాల రాధాకృష్ణమూర్తి, దేశబోయిన వెంకటేశ్వర్లు, కర్రి వెంకటేశ్వర్లు, రాముల శ్రీనుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

---- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



వనపర్తి లోకల్ గైడ్ జులై 22 : వనపర్తి పట్టణంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాంనగర్ కాలనీలోని కళాశాల విద్యార్థుల గిరిజన సంక్షేమ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు, ఇతర వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని ఆరా తీయగా.. 140 మంది సామర్థ్యానికి గాను ప్రస్తుతం 111 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్‌ను సమాధానమిచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా హాస్టల్‌లో ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని వార్డెన్‌ను ఆదేశించారు. మరుగుదొడ్లు, హాస్టల్ గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. హాస్టల్ సమీపంలోని నాలా చెత్త, పూడికతో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్‌కు నాలాను శుభ్రం చేయించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిం చాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సమస్య కూడా లేకుండా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి హాస్టల్‌లో అందుతున్న వసతులు, భోజన నాణ్యత, తాగునీరు, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మధు, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ ఉన్నారు.

## ఖమ్మం నగరానికి గోదావరి జలాలను వదిలి గోదారమ్మ జలాలకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల.






లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం పట్టణానికి గోదావరి జలాలను వదిలి గోదారమ్మ నీళ్లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రత్యేక పూజలు చేశారు ఈరోజు ఉదయం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని వివి పాలెం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు జిల్లా అధికారులు రాష్ట్ర మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## లోకసభ లో ప్రతిపక్ష పార్టీ అధినేత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.




మరియు మల్లికార్జున ఖర్గే ఇతర జాతీయ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టును లోకల్ గైడ్. ఖమ్మం. మరియు దాడిని నిరసిస్తూ ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

## ప్రభుత్వ వి ప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశముకు పూర్తిస్థాయిలో మంత్రి హోదా కల్పించినందుకు హర్షం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేముల వీరేశం పూర్తిస్థాయిలో మంత్రి హోదా పొందిన సందర్భంగా పి ఆర్ టి యు- టి జి - మరియు గురుకుల ఉద్యోగుల తరపున ఐక్య గురుకులాలు, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గాదె లింగస్వామి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా గాదె లింగస్వామి పెండింగ్ సమస్యలపై ఆయనతో చర్చించడం జరిగింది:పెండింగ్‌లో ఉన్న 6 డి ఎ లు మరియు పి ఆర్ సి ని వెంటనే ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఓల్డ్ పెన్షన్ అమలుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశాము. ప్రతి గురుకుల కాలేజీలో , ఏం ఈ సి, సిఇసి గ్రూపులను ఈ అకాడమిక్ ఇయర్ నుంచే ప్రారంభించాలని కోరాము.గణిత శాస్త్ర లెక్చరర్ పోస్టును అదనంగా మంజూరు చేయించేలా దాని ఆవశ్యకతను వివరించాము.అధికారుల నిర్లక్ష్యంతో అర్థాంతరంగా తొలగించబడిన సుమారు 200 పైచిలుకు అసిస్టెంట్ కేర్ టేకర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరడం జరిగింది.మన అన్ని సమస్యలను ఓపికగా విన్న అన్నగారు, త్వరలోనే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారికి ఐక్య గురుకులాల ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు ఎస్. శశిధర్, రాష్ట్ర కోశాధికారి గ్యార శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై దాడిని ఖండిస్తూ శాంతియుత నిరసన.

నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఏఐసిసి. టి పిసిసి పిలుపుమేరకు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేసి గాయపరిచిన మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా బుధవారం నల్గొండ రామగిరి లో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నల్ల రిబ్బన్స్ ధరించి శాంతియుత ధర్నా నిర్వహించారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం గాంధీ విగ్రహం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ 25 లక్షల మంది విద్యార్థులతో చెలగాటం ఆడుతూ అనేకమంది మరణానికి కారణమైన నీటి ప్రశ్న పత్రాలు లీకేజ్ బాధ్యులపై చర్యలు తీసుకొని అసమర్థ ప్రధాని మోడీ అని ఎద్దేవా చేశారు..బిప్రజాస్వామ్యంలో తుపాకులు ఎక్కుపెట్టి తూట్లు పొడుస్తూ ఖూనీ చేస్తున్న మోడి ప్రధానమంత్రిగా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతల అరెస్టును నల్గొండలో జిల్లా కేంద్రంలోని రామగిరి గాంధీ విగ్రహం వద్ద డిసిసి ఆధ్వర్యంలో శాంతియుత ధర్నా నల్ల రిబ్బన్ లతో బైఠాయించి నిరసన వ్యక్తపరిచారు.నీట్ పరీక్షల లీకేజీపై ప్రధాని స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం సరికాదని కాంగ్రెస్ నేతల విమర్శ.దేశవ్యాప్తంగా పరీక్షల లీకేజీలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని డిమాండ్ చేశారు .బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, యువత, రైతుల పక్షాన కాంగ్రెస్ నిలుస్తుందని వ్యాఖ్య నించారు .2029లో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తామని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు ఓ బిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ముంతాజ్ అలీ, సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపిశెట్టి రాంబాబు, కుకుడాల బాలకృష్ణ, ఏళ్ల రవీందర్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి, చిట్యాల మండల అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, శాలిగౌరారం మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్,మధు ప్రసాద్, పోకల దేవదాస్, కట్టం వెంకన్న, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, సంతోష్ రెడ్డి, మనోహర్, నలపరాజు సీనయ్య, కాటం వెంకన్న గౌడ్, దేవరకొండ పార్టీ అధ్యక్షులు సురేష్ గౌడ్, వేముల గోపి నాథ్, ఆకటి సైదులు, సైదులు యాదవ్,మధగోని వెంకన్న,ఇందనూరి శ్రీను, ఎండి ఫిరోజ్,గడ్డం దామోదర్,తదితరులు పాల్గొన్నారు...

## ప్రజల్లోనే నిమగ్నమైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**చీమలపాడు ప్రాంతంలో విస్తృత పర్యటన – పలు కుటుంబాలకు పరామర్శ**

**సొసైటీ డైరెక్టర్ , ఆర్ఎంపి రమేష్ తండ్రి దశదిన కర్మకు హాజరు**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 22 : కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు, పాటిమీద గుంపు గ్రామాల్లో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం పర్యటించారు. పాటిమీద గుంపు గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ ఆర్ఎంపి. పోతురాజు రమేష్ తండ్రి పోతురాజు కృష్ణయ్య దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారు. అంతకు ముందు చీమలపాడు గ్రామానికి చెందిన పాటి కోటయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మరణించిన బసవ రాంబాబు చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ , సొసైటీ వైస్ చైర్మన్ సర్పంచ్ ధారావత్ మంగీలాల్ , మాజీ ఎంపీటీసీ ధరంసొత్ శంకర్ , మాజీ సర్పంచ్ లు మాలోత్ కిషోర్ , బానోత్ శంకర్ , మౌనిక , రాంజీ , మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ , నాయకులు పాటి శ్రీను , అజ్మీర భిక్కు లాల్ , బానోత్ ప్రసాద్ , వీరబాబు , దారావత్ ఫూల్సింగ్ , ఇస్లావత్ రాజాకుమార్ , శీలంశెట్టి రాంబాబు , వెంకన్న , పాటి రమేష్ , గుగులోతు హారు , భూక్య రాంకిషోర్ , తదితరులున్నారు.

## ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి.

కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన ధర్మ బిక్షం బైరు మల్లయ్య తొట్ల మల్సూర్ దేశిని చిన్న మల్లయ్య బాధిని చెన్నయ్య. కొండ నాగులు.వేముల నాగయ్య జిన్కుట్ల లింగయ్య ఎంతోమంది నాయకులను స్మరించుకుంటూ. మహబూబాద్ జిల్లా మానుకోట నుండి అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర ఆగస్టు 2 ప్రారంభమై 18 వరకు రాష్ట్రంలో జిల్లాలు తిరుగుతూ మన జిల్లాకు తేదీ ఆగస్టు 6 న నల్లగొండ జిల్లా కేంద్రం లో టిఎన్జీవో భవన్లో ఉదయం 11గంటలకు సభ ఉంటుంది తెలిపారు . కల్లుగీత కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. బుధవారం రోజున కనగల్లు కేంద్రంలో వేముల నాగయ్య ప్రాంగణం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు సురుగల యాదయ్య అధ్యక్షతన జరిగిన. సమావేశానికి ముఖ్య అతిథిగాజిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న హాజరై అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సురుగాల యాదయ్య మాట్లాడుతూ ఆగస్టు 6న,నల్గొండజిల్లా కేంద్రం కేంద్రంలోకి ఉదయం 11 గంటలకు వస్తున్న సందర్భంలో కల్లుగీత కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు .. ఈ కార్యక్రమం , మండల అధ్యక్షుడు సురగల యాదయ్య . మండల కమిటీ సభ్యుడు బైరు లింగయ్య. పాలకురు శంకరయ్య. పాలకూర వెంకటేశం. పాలకూరి వెంకన్న. పాలకూరి బిక్షమయ్య. శంకరయ్య. సురిగి బిక్షమయ్య. పాలకూరి లింగయ్య. సత్తయ్య.యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

## నల్గొండలో 24న మినీ జాబ్ మేళా

**నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 24న ఉదయం 10:30 గంటలకు నల్గొండలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. సాహితి తెలిపారు.?ఎస్సెస్సీ, ఐటీఐ, డిగ్రీ, బీఎస్సీ (కెమిస్ట్రీ), ఎంఎస్సీ, బీఎస్సీ నర్సింగ్, ఫార్మసీ చదివిన 18 నుండి 35 ఏళ్ల అభ్యర్థులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000 నుంచి రూ.25,000 వరకు వేతనం ఉంటుంది. ఆసక్తి గలవారు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 0868-2233362, 7893420435 నంబర్లలో సంప్రదించవచ్చు.**

## ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతులు మళ్లాలి...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**వచ్చే జూన్ వరకు త్రాగునీటికి సరిపడా నీటి వినియోగంపై కార్యాచరణ సిద్ధం**

**రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను తిరిగి ఖమ్మం వైపు మళ్లించే వినూత్న ప్రయోగం కొనసాగుతోంది**

**వరి, మిర్చి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి**

**రూ.175 లక్షల యూఐడీఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**వి.వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాలను పరిశీలించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ఖమ్మం, జూలై -22:లోకల్ గైడ్ :త్రాగునీటిని కాపాడుకుంటూ, రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కలిసి వి. వెంకటాయ పాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటిఅవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమై ఉండే అవకాశముందని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని, త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని, దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు.ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోందన్నారు. మంచుకొండతో పాటు ఇతర ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా చెరువులు నింపి, మంచుకొండ ఓవర్‌ఫ్లోను మున్నేరులోకి మళ్లించడం ద్వారా ఖమ్మం నగర త్రాగునీటి అవసరాలను తీర్చేప్రయత్నం చేస్తున్నామని వివరించారు. అవసరమైతే డీప్‌కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే అత్యవసర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.సుమారు రూ.90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సూచనలు అందించి విజయవంతంగా పూర్తి చేసిన ఇంజినీర్లను ప్రత్యేకంగా అభినందించారు.పశ్చిమాసియా యుద్ధాల ప్రభావంతో బొగ్గు, గ్యాస్ కొరత ఏర్పడి విద్యుత్ సరఫరా, యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని చెప్పారు. రాజకీయ ప్రేరేపణలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.వీబీజీఆర్ఏఎం నిధులను వినియోగించి ఎన్ఎస్‌పీ కాలువల్లో పెరిగిన పొదలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని, విద్యుత్ స్తంభాల సమీపంలో మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని, రాబోయే నెలల్లో వర్షాలు కురవకపోతే త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశముందని అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగిస్తూ వచ్చే జూన్-2027 వరకు త్రాగునీటి అవసరాలు తీరేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు.ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని, ప్రస్తుతం రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించి పాలేరు రిజర్వాయర్ ను నింపే అవకాశాలను ఇంజినీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ ప్రయోగం ద్వారా త్రాగునీటి సమస్యను అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. అయితే వర్షాలు లేకుంటే వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. నీరు కనిపిస్తున్నదని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి ఖమ్మం నగరంలోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సిఇ ఇర్రిగేషన్ శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, డిపిఓ రాంబాబు, వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలి...

# జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలి

జూలై 15 నుంచి ఫ్రైట్ ఆన్ లారీ (ఫాలో ) సౌకర్యం నిలిపివేత

మార్క్‌ఫెడ్ సరఫరా చేసే ఎరువులకు మాత్రమే రవాణా ఛార్జీలు వసూలు చేయాలి

ఖమ్మం, జూలై- 22:లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 2026 జూలై 15 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటివరకు అమలులో ఉన్న లిఫ్రైట్ ఆన్ లారీ (ఫోల్ )లి సౌకర్యాన్ని నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్క్‌ఫెడ్ గిడ్డంగులు ప్రచురణార్థంఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించా జూలై 15 నుంచి ఫ్రైట్ ఆన్ లారీ సౌకర్యం నిలిపివేత

**మార్క్‌ఫెడ్ సరఫరా చేసే ఎరువులకు మాత్రమే రవాణా ఛార్జీలు వసూలు చేయాలి**

ఖమ్మం, జూలై- 22:రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 2026 జూలై 15 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటివరకు అమలులో ఉన్న ఫ్రైట్ ఆన్ లారీ సౌకర్యాన్ని నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్క్‌ఫెడ్ గిడ్డంగులు లేదా రేక్ హెడ్‌ల (జుఇ--ఘునెవ ఎముు) నుంచి సరఫరా అయ్యే ఎరువులకు సంబంధించిన రవాణా ఛార్జీలను మాత్రమే రైతుల నుంచి నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేయాలని సూచించారు.మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నిర్ణయించిన రవాణా ఛార్జీల జాబితాకు అనుగుణంగానే వసూళ్లు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఆర్థిక నష్టం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.ఎరువుల విక్రయానికి, రవాణా ఛార్జీల వసూళ్లకు వేర్వేరు రసీదు పుస్తకాలు నిర్వహించాలని, రైతుల సంతకాలతో ప్రత్యేక రసీదులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పీఏసీఎస్ కార్యాలయం, ఎరువుల విక్రయ కేంద్రంలో రవాణా ఛార్జీల వివరాలను ప్రత్యేక బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. అలాగే పీఏసీఎస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, రైతులకు రవాణా ఛార్జీలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.రవాణా ఛార్జీల వసూళ్లలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రతి లావాదేవీకి తప్పని సరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.కంపెనీల నుంచి నేరుగా విధానంలో సరఫరా అయ్యే ఎరువులకు ఎలాంటి రవాణా ఛార్జీలు వసూలు చేయరాదని స్పష్టం చేశారు.ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలని, ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఛార్జీలను మాత్రమే చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు మొత్తాలు చెల్లించవద్దని సూచించారు. ఏవైనా అక్రమ వసూళ్లు జరిగినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయరాదని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, విక్రయ సిబ్బంది తప్పని సరిగా అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.వారేహౌజ్ ) లేదా రేక్ హెడ్‌ల హెడ్ ) నుంచి సరఫరా అయ్యే ఎరువులకు సంబంధించిన రవాణా ఛార్జీలను మాత్రమే రైతుల నుంచి నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేయాలని సూచించారు.మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నిర్ణయించిన రవాణా ఛార్జీల జాబితాకు అనుగుణంగానే వసూళ్లు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఆర్థిక నష్టం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.ఎరువుల విక్రయానికి, రవాణా ఛార్జీల వసూళ్లకు వేర్వేరు రసీదు పుస్తకాలు నిర్వహించాలని, రైతుల సంతకాలతో ప్రత్యేక రసీదులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పీఏసీఎస్ కార్యాలయం, ఎరువుల విక్రయ కేంద్రంలో రవాణా ఛార్జీల వివరాలను ప్రత్యేక బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. అలాగే పీఏసీఎస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, రైతులకు రవాణా ఛార్జీలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.రవాణా ఛార్జీల వసూళ్లలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రతి లావాదేవీకి తప్పని సరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.కంపెనీల నుంచి నేరుగా లిఖీూ విధానంలోలి సరఫరా అయ్యే ఎరువులకు ఎలాంటి రవాణా ఛార్జీలు వసూలు చేయరాదని స్పష్టం చేశారు.ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలని, ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఛార్జీలను మాత్రమే చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు మొత్తాలు చెల్లించవద్దని సూచించారు. ఏవైనా అక్రమ వసూళ్లు జరిగినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయరాదని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, విక్రయ సిబ్బంది తప్పని సరిగా అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ తొగుటలో కాంగ్రెస్ నిరసన



తొగుట, జూలై 22(లోకల్ గైడ్): లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ తొగుట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పంది రాజు నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పంది రాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా చేపట్టిన నిరసనకు మద్దతు తెలిపిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలపై దాడి అని విమర్శించారు. ప్రజల గొంతును అరెస్టులతో అణచివేయలేరని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంపురం రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు నర్సక్క, బాలమల్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పిట్ల బిక్షపతి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, సిద్ధి శ్రీనకర్ రెడ్డి, బెజ్జనబోయిన అనిల్, చిక్కుడు ఉపల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ, కానీకి స్వామి, అలాగే షఫీ, నాగరాజు, అర్జున్, స్వామి, నరేష్, సాగర్, స్వామి గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



బెజ్జంకి, జూలై 22(లోకల్ గైడ్): మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో బోయినపల్లి వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన విశేష సేవలందించారని కొనియాడారు. కరీంనగర్ ఎంపీగా స్మార్ట్ సిటీ అభివృద్ధికి నిధులు తీసుకురావడంతో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా సమర్థవంతంగా సేవలందించారని గుర్తు చేశారు.బోయినపల్లి వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ బెజ్జంకి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోయెమ్ చికిత్సతో శాశ్వత పరిష్కారం డాక్టర్ కిషన్ నున్నావత్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.అ ఆహారం మింగటంలో ఇబ్బంది తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం షాప్ లు అసౌకర్యం క్రమంగా బరువు తగ్గడం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని దానికి పేర్ ఓవరాల్ ఎండోస్కోపిక్ మయూటమి ట పోయెమ్ ఊ చికిత్స ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎటువంటి శస్త్ర చికిత్స కోతలు లేకుండానే నయం చేయవచ్చని మలక్పేట యశోద హాస్పిటల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కిషన్ నున్నవత్ అన్నారు బుధవారం పట్టణంలో యాస్ట్రో ఎంట్రాలజీ పై రోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆహారం ఇబ్బంది ఎదురైనా బరువు తగ్గటం జాతిపై అసౌకర్యం కలిగిన నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. మలక్పేట యశోద హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతికతతో ఇలాంటి రోగులకు నిర్వహించి రోగుల ప్రాణాలు కాపాడుతున్న అని తెలిపారు. గ్యాస్ట్రోఎంట్రాలజిస్టులను సంప్రదించి వారి సలహాలు సూచనలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చిదుర వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు

# రాహుల్ గాంధీపై దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి తీవ్రంగా ఖండించిన కారేపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు

జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 22 : కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్,మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు నీట్ పేపర్ ల లికేజీలకు బాధ్యతవహిస్తూ , కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధన్ రాజీనామా చేయాలనీ , దానికి నిరసనవ్యక్తం చేస్తున్న లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై మరియు విద్యార్థుల పై జరిగిన దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి అని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బానోత్ రామ్మూర్తినాయక్,మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబుఅన్నారు . దాడి కు నిరసనగా కారేపల్లి క్రాస్ రోడ్లో కాంగ్రెస్ నాయకులు నీరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు భీముడునాయక్,విష్ణువర్ధన్ రెడ్డి,ఐలయ్య,ఉమశంకర్, సర్పంచ్ లు మేదరి టోనీ పూసం ఎల్లయ్య , మోతె వీరాస్వామి, వెంకటేశ్వర్లు,రంజిత్, ప్రవీణ్, హనుమంతరావు, నాయకులు దేగల ఉపేందర్,చయదేవి, రాములు, హనీఫ్,యకూబ్,షఫీ,ముజ్జు,నారాయణ ,రాహుల్ ,రవీందర్ , హేమ్లా ,గోపాల్ తాజుద్దీన్ , కిషోర్ , తదితరులు పాల్గొన్నారు

# దాశరథి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. హాఫిజ్ ఖాన్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. దాశరథి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి అని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. ఎం.ఏ హఫీజ్ ఖాన్ అన్నారు .జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ప్రముఖ తెలుగు కవి, గేయకారుడు దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. హాఫిజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహాకవి అని అన్నారు. “నా తెలంగాణ కోటి రతనాల వీణ” అంటూ తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు .నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా మలుచుకుని ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప ప్రజాకవి అని పేర్కొన్నారు .యువత దాశరథి రచనలను చదివి ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, కవి యాదగిరి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజేష్ గ్రంథాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు

# పోలీస్ కమిషనర్ కార్యక్రమం ఖమ్మం .



**లోకల్ గైడ్. ఖమ్మంపోలీస్ అధికారులకు ప్రతిభ పురష్కారాలుపతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో వైరా ఏసిపి సారంగపాణి, ట్రాఫిక్ ఎస్సై మౌలానా, ఎస్సై అమీర్ ఖాన్, తో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. ఉత్తమ సేవ పతకం (03) సేవ పతకం (07) ఉత్కృష్ట పతకాలు (03) సాధించారు. ఈ నేపథ్యంలో బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 13 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీ ఆకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, =అ కామరాజు పాల్గొన్నారు.**

# పేపర్ లీకులకు బీజేపీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చెలగాటం

## నీట్ పరీక్షల లీకేజీ, రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్పై భగ్గుమన్న నిరసనలు

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 22 (లోకల్ గైడ్ తెలంగాణ)విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని మూడు నెలల కిందట నీట్ పరీక్ష లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న తీరును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం ముట్టడికి యత్నించిన కాంగ్రెస్ అగ్రనేత,లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో బుధవారం కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక నాయకులు,యువజన సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ తమ నిరసనను గట్టిగా చాటారు.ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ ఆందోళన సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్ తదితర పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుని పక్కకు తొలగించారు. ఆందోళనకారులను నిలువరించి ధర్నాను విరమింపజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మీడియాతో మాట్లాడుతూ దేశంలో గడచిన 12 ఏళ్ల పాలనలో ఏకంగా 12 సార్లు ప్రశ్నపత్రాలు లీకయ్యాయని, నిరుద్యోగ యువత, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేస్తోందని ధ్వజమెత్తారు. మొన్నటికి మొన్న నీట్ పరీక్ష లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని, మానసిక వేదనతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం అత్యంత బాధాకరమన్నారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి విద్యార్థి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, పదేళ్లలో కోట్లాది మంది యువతను మోసగించిందని విమర్శించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తూ వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం,అక్రమ అరెస్టులకు పాల్పడడం మోడీ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేని యెడల రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు నూగిల్ల మల్లన్న, బిరుదు రాధాకృష్ణ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, కూర మల్లా రెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, కొమ్ము పోచాలు, సింగిల్ విండో చైర్మన్లు సామ రాజేశ్వర్ రెడ్డి, చిలుక సతీష్, ముత్యాల నరేష్, కళ్లేపల్లి జానీ, మండల పార్టీ అధ్యక్షులు గాజవేన సదయ్య, భూషణవేణ సురేష్ గౌడ్, బూతగడ్డ సంపత్, వేగోలం అబ్బయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రాజేందర్, సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, ఆరే సంతోష్, దాన్నాయక దామోదర్ రావు, ఆడేపు వెంకటేష్ , ఆర్కుట్ సంతోష్, ప్రదీప్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,యువజన సంఘాల కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. మహిళలు డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం టిటిడిసి లో డీఆర్డీఏ--సెర్ప్ ఆధ్వర్యంలో, సీఎస్ఆర్ నిధులతో మీరాయి శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న నీలగిరి జిల్లా మహిళా కిసాన్ డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా డ్రోన్ ఆపరేటర్ శిక్షణ పొందుతున్న 50 మంది మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలకు 10 రోజుల పాటు ఇస్తున్న డ్రోన్ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ నైపుణ్యం సాధించాలని కోరారు. ఈ శిక్షణతో వ్యవసాయ రంగంలోనే కాకుండా ,వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని తెలిపారు.డ్రోన్ సేవల ద్వారా ప్రతి ఎకరానికి సుమారు రూ.400 చొప్పున సేవా రుసుము లభించే అవకాశం ఉందని, జిల్లా వ్యాప్తంగా ఒకే విధమైన రేటు విధానాన్ని అమలు చేసుకుని రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. తమకు వచ్చే ఆదాయాన్ని అంచనా వేసుకుని అవసరమైన మేరకు మాత్రమే రుణాలు తీసుకోవాలని, మిగిలిన ఆదాయాన్ని పొదుపు చేసుకుంటూ ఆర్థికంగా బలపడాలని చెప్పారు.మహిళలు ఉద్యోగాల కై ఎదురుచూడకుండా తామే డ్రోన్ యూనిట్ల యజమానులుగా మారాలని, ప్రతి గ్రూపు వద్ద ఒక డ్రోన్ యూనిట్ ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. డ్రోన్ ఆపరేట్ చేయడం మాత్రమే కాకుండా డ్రోన్ మరమ్మతు, నిర్వహణలో కూడా పూర్తి అవగాహన పెంచుకుని మెకానిక్లుగా కూడా నైపుణ్యం సంపాదించాలని అన్నారు. దీంతో తమ డ్రోన్లను తామే మరమ్మతు చేసుకోవడం వల్ల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఆదాయం పెరుగుతుందని చెప్పారు.వ్యవసాయ రంగంలో పంటలపై ఎరువులు, పురుగుమందుల పిచికారీతో పాటు ,ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సర్వేలు, మ్యాపింగ్ తదితర రంగాల్లో కూడా డ్రోన్లకు విస్తృతంగా డిమాండ్ ఉందని తెలిపారు. అందువల్ల మహిళలు ఒకే సీజన్కే పరిమితం కాకుండా ఏడాది పొడవునా వివిధ రంగాల్లో డ్రోన్ సేవలు అందిస్తూ 360 రోజులు ఉపాధి పొందేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు.డ్రోన్ సేవలను పూర్తిగా కమర్షియల్ దృక్పథంతో నిర్వహిస్తూ ప్రతి అవకాశాన్ని ఆదాయ వనరుగా మార్చుకోవాలని, రెండు పంటల సీజన్లలో వ్యవసాయ సేవలతో పాటు ,ఇతర రంగాల్లోనూ అవకాశాలను వినియోగించుకుని మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ శిక్షణ మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబనకు నాంది పలుకుతుందని, డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామీణ మహిళలు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించుకుని కుటుంబాల అభివృద్ధితో పాటు ,జిల్లా అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. శిక్షణ పొందుతున్న ఆపరేటర్లు విజయలక్ష్మి మాట్లాడుతూ సొంతకాళ్ళపై నిలబడి ఎదగడానికి , అభివృద్ధిలోకి రావడానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ,మీరాయి సీఈవో విజయ్,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సతీష్ , జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్ ,ఎ పిడి శ్రవణ్ కుమార్ ,శ్రీలేఖ, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

# చందంపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, బుధవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చందంపేట పోలీస్ స్టేషన్ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ .. స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ ఆస్తుల సంరక్షణ, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, ఆయుధాల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ నమోదులు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, పోలీస్ సిబ్బందికి అందజేసిన కిట్ల వినియోగం తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ గారు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, దొంగతనాల అరికట్టడం, రోడ్డు భద్రత చర్యలు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై చర్చించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే స్వీకరించి చట్టబద్ధంగా పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటూ ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని సూచించారు.విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ గ్రామస్థులతో మరింత సమన్వయంతో పనిచేస్తూ పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేయాలని, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పెంపొందించడం ద్వారా నేరాల నియంత్రణకు సమర్థవంతమైన సహకారం అందుతుందని తెలిపారు. రాత్రి గస్తీ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయడం, బీట్ అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించడం, పెండింగ్ వారెంట్లను వేగవంతంగా అమలు చేయడం, రౌడీ షీటర్లు , అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా కొనసాగించడం, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎస్బీ సీఐ నాగరాజు, డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్, డిండి సీఐ బిసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తూ ఐసా ఖమ్మం జిల్లా కమిటీ నిరసన ర్యాలీ



లోకల్ గైడ్. ఖమ్మంఏఎస్ఆర్ కళాశాల నుంచి ముస్తఫా నగర్ సెంటర్లోని ఏనుగుల బొమ్మ వరకు భారీ నిరసనఖమ్మం: ఢిల్లీలో శాంతియుతంగా “మార్చ్ టు పార్లమెంట్” నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం, భాష్ప వాయు (టియర్ గ్యాస్) ప్రయోగించడం అత్యంత అమానవీయమని ఐసా ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నిరసనగా ఏఎస్ఆర్ కళాశాల నుంచి ముస్తఫా నగర్ సెంటర్లోని ఏనుగుల బొమ్మ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ~ా×ూా జిల్లా కన్వీనర్ జమ్మి అశోక్ మాట్లాడుతూ, దేశంలో బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేయడం, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్లు, భాష్ప వాయు ప్రయోగాలతో అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తే వారిపై దాడులు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.నీట్ పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం దెబ్బతిన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ దేశ ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంతో తీవ్ర మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని, పేపర్ లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆందోళన చేస్తున్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల గొంతును అణచివేసే ఫాసిస్టు విధానాలను దేశ ప్రజలు సహించరని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ~ా×ూా విద్యార్థి సంఘం నాయకులు శరన్, నరేష్, అనూష, లక్ష్మి, కౌశల్య, నాగరాణి, అనన్య, రాంబాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు దాడిని తీవ్రంగా ఖండించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తాం.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా.



షాబాద్, జూలై 22 ( లోకల్ గైడ్ ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లిశ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్(ప్రమాద బీమా)సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు వీడి ఒకే తాటిపైకి వచ్చి యూనియన్ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ ...మండల స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ల సూచనల మేరకు ఈ నెల 20 నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృత0గా పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ, మండల కమిటీలను ఈ సందర్భంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు నమోదైతే యూనియన్ తీవ్రంగా స్పందించి లీగల్ సెల్ ద్వారా పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో చేవెళ్ల నియోజకవర్గంలో హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, రమేష్, ఈసీ సభ్యులు ఇలియాజ్ షరీఫ్,చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డిమోని యాదయ్య, షాబాద్ మండల మాజీ అధ్యక్షుడు పోనమోని రమేష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, కరుణాకర్ చారి, మల్లేష్ తదితరులున్నారు. షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నికనూతన అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్. షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడిగా నాగని రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కడమంచి నర్సింలు, ఉప్పు శ్రీనివాస్, పోనమోని వెంకటేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా బర్క నరేందర్, ముక్కు లక్ష్మణ్, జానంపేట శివరాజ్ గౌడ్, కోశాధికారిగా పూర్ణచందర్ గుప్తా, ఈసీ మెంబర్లుగా చిలకమర్రి అనిల్, రాజేష్, మధు, రాజేందర్, రవి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాపన్‌పల్లి లో వంద శాతం
## ఎస్ ఐ ఆర్ పూర్తి అభినందించిన సర్పంచ్ శ్రీనివాస్



నారాయణపేట జూలై 22:నారాయణపేట జిల్లా దామ రగిద్ద మండలం, బాపన్ పల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వందశాతం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రక్రియ విజయవంతంగా పూర్తవడానికి అహర్నిశలు కృషి చేసిన బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు, పంచాయతీ సిబ్బందితో పాటు సహక రించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, అవ సరమైన వివరాలను సకా లంలో సేకరించి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారుల సేవలను ఆయన కొనియాడారు. గ్రామ ప్రజలు చూపిన సహకారం వల్లే బాపన్‌పల్లి గ్రామం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయగలిగిందని పేర్కొన్నారు.

## నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసినఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూలై 22: పోలీసు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని అన్ని విభాగా లను పరిశీలించి రికార్డులు, పెండింగ్ పిటిషన్లు, విచార ణల పురోగతి, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సంద ర్భంగా స్టేషన్‌లో నమోదైన ప్రతి పిటిషన్‌ను వెంటనే ఎంట్రీ చేసి, నిర్దిష్ట సమ యంలో విచారణ పూర్తి చేసి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదే శించారు. ఎలాంటి పిటిష న్‌ను అనవసరంగా పెండిం గ్‌లో ఉంచరాదని, ఒకవేళ పెండింగ్‌లో ఉంటే దానికి గల కారణాలను వారికి తెలుపుతూ రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాల ని సూచించారు.ప్రతి రోజు జనరల్ డైరీ తప్పనిసరిగా నమోదు చేయాలని, రోజు వారి విధుల వివరాలు క్రమ బద్ధంగా నమోదు చేయాల ని ఆదేశించారు. బయటి విధులకు వెళ్లే ప్రతి పోలీసు సిబ్బందికి సంబంధిత డ్యూటీ పాస్/అధికార అనుమతి పత్రం జారీ చేసి, వారి రాకపోకల వివరాలు నమోదు చేయాలని సూచించారు.అన్ని కేసులను ఆన్‌లైన్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని, ఎలాంటి కేసు ఎంట్రీ పెండింగ్‌లో ఉండకూ డదని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో నమోద య్యే ప్రతి కేసు సమాచా రాన్ని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నవీకరించా లని ఆదేశించారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, స్టేషన్ పరిధిలో 24 గంటల పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వ హించాలని సూచించారు. ప్రజలకు సామాజిక అంశా లపై సైబర్ నేరాలు, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, రాత్రి వేళల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.ప్రతి రోజు విధులు ప్రారం భానికి ముందు రోల్ కాల్ నిర్వహించి, సిబ్బందికి విధుల కేటాయింపు, చట్టా లు, క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవ హరించే విధానంపై సూచ నలు ఇవ్వాలని తెలిపారు. స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లు, కేసు వివరాలు పూర్తిస్థాయిలో, ఎలాంటి లోపాలు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలకు మరింత త్వరిత గతిన న్యాయం అందించేం దుకు అవసరమైన చోట ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమో దు చేసే విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయాల ని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యా దుదారునికి వారి ఫిర్యాదు కు సంబంధించిన రసీదు తప్పనిసరిగా అందజేయా లని, కేసు నమోదు చేసిన అనంతరం ఎఫ్ఐఆర్ కాపీని ఉచితంగా ఇవ్వాల ని స్పష్టం చేశారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ పాటించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించి పోలీస్ శాఖపై ప్రజల విశ్వా సాన్ని మరింత పెంపొందిం చాలని ఎస్పీ సూచించారు.ఈ తనిఖీలో డీఎస్పీ నల్లపు లింగయ్య, టౌన్ సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తో పాటు పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## ప్రమీల ఫౌండేషన్
## అన్నదాన కార్యక్రమం మొబైల్ యాప్ ఆవిష్కరణ




నారాయణపేట, జూలై 22:సమాజ సేవే ధ్యేయంగా సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తున్న ప్రమీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా ప్రభుత్వ ఆసుప త్రి ఆవరణలో రోగులు, వారిసహాయకులు,నిరుపేదలకు అన్నదాన కార్యక్రమా న్నిమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రమీల ఫౌండేషన్ మొబైల్ యాప్‌ను అధికారి కంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రమీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కోరం మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప మానవతా సేవ అని పేర్కొ న్నారు. సమాజంలోని నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు అవసరమైన వారికి తమ వంతు సహా యం అందించేందుకు ప్రమీ ల ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలకు ఫౌండేషన్ సేవల ను మరింత చేరువ చేయ డంతో పాటు, ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్ర మాల సమాచారం, సభ్య త్వ నమోదు, స్వచ్ఛంద సేవా అవకాశాలు, ఇతర సేవలను సులభంగా ప్రజ లకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రమీల ఫౌండేషన్ మొబైల్ యాప్‌ను రూపొందించి అధికారికంగా ఆవిష్కరించి నట్లు డా. కోరం మహేష్ రెడ్డి తెలిపారు.అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారి సహాయకులు, నిరుపేదల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భోజనాలను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు కోరం శివరాజ్ రెడ్డి,కోరం హర్షవర్ధన్ రెడ్డి, సత్యపాల్, భీమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ, రమేష్, కోరం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ అరాచకం...
## ప్రధాని నివాసం వద్ద అరాచకమూక ...రాష్ట్రంలోఅణచివేత





నారాయణపేట జూలై 22:కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే.రతంగ్ పాండురెడ్డి ఒక సంయుక్త ప్రకటన లో విమర్శించా రు.ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద అరాచక ముఖంగా వ్యవహరించి రాష్ట్రంలో శాంతి యుతం గా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచం దర్ రావు ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయ డం అత్యంత హేయమైన చర్య అని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజి గారు రతంగ్ పాండురెడ్డి తీవ్రంగా ఖండిం చారు.ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరి కిపంద చర్య. ఒకవైపు ఢిల్లీ లో ప్రజాస్వామ్యం ముసు గులో విధ్వంసాలు సృష్టి స్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిప క్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా డిపిఆర్ఓ అరుంధతి మేడం చేతుల మీదుగా జిల్లా స్టాపర్ అక్రిడేషన్ కార్డు అందుకుంటున్న అరిగే శ్రీనివాస్



లోకల్ గైడ్ దినపత్రికలో యాదాద్రి భువనగిరి జిల్లా స్టాపర్ గా నియమించి తెలంగాణ ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ కార్డు వచ్చే లాగా కృషిచేసిన లోకల్ గైడ్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ రాం రెడ్డి సార్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో
## అభ్యుదక్కవి డాక్టర్ దాశరథి జయంతి వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అభ్యుదయ కవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య 101వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.అభ్యుదయ కవి, తెలంగాణ ప్రజాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య 101వ జయంతిని పురస్కరించుకుని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నల్గొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా మలుచుకుని ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. తెలంగాణ విమోచన పోరాట స్ఫూర్తిని తన కవిత్వం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని, అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా నిరంతరం గళమెత్తారని పేర్కొన్నారు.నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తూ జైలు జీవితం అనుభవించిన దాశరథి, ప్రజల పక్షాన నిలబడి సాహిత్యాన్ని సామాజిక మార్పు కోసం వినియోగించిన గొప్ప అభ్యుదయ కవి అని కొనియాడారు. ఆయన రచనలు నేటి యువతకు మార్గదర్శకమని, సమాజంలో ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ భావన పెంపొందించేందుకు దాశరథి సాహిత్యం ఎంతో దోహదపడుతుందని అన్నారు.ప్రస్తుత తరం యువత దాశరథి జీవితాన్ని, సాహిత్యాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం జీవించిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు యువ కవి బూర్గు గోపికృష్ణ, రవి,గుండాల నరేష్,కార్తీక్, గణేష్ , ప్రశాంతి, షాలిని, అనూష,నవీన్,లోకేష్, పాల్గొన్నారు

## ఢిల్లీలో దమనకాండ.. ప్రజాస్వామ్య గొంతును నొక్కే కుట్ర.

12 ఏళ్ల మోదీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత -- విద్యార్థులు, రైతులపై నిర్బంధం సిగ్గుచేటు .

సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, రైతులు చేపడుతున్న శాంతియుత ప్రజాస్వామ్య ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలు ఆలకించి పరిష్కరించాల్సిన ప్రభుత్వం లాఠీచార్జీలు, అరెస్టులు, కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు.బుధవారం నల్లగొండలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, రైతాంగ సమస్యలపై న్యాయం కోరుతూ దేశ నలుమూలల నుంచి ఢిల్లీకి చేరుకున్న విద్యార్థులు, యువత, రైతులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జ్ చేయడం, అక్రమంగా అదుపులోకి తీసుకోవడం, కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిని శత్రువుల్లా చూడడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి పరాకాష్ట అని అన్నారు.12 ఏళ్లుగా కొనసాగుతున్న మోదీ ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత పెద్దఎత్తున ఉద్యమాల్లో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. లాఠీలను, అరెస్టులను కూడా లెక్కచేయకుండా యువత వీధుల్లోకి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వంటి ఘటనల వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడినా, బాధిత కుటుంబాలను కనీసం పరామర్శించకుండా, సమస్యలపై స్పందించకుండా, న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువకులపై దమనకాండకు పాల్పడడం అత్యంత ఖండనీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటి నుంచి దృష్టి మళ్లించి నిరసనలను అణచివేయడంపైనే దృష్టి పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పబ్బు వీరస్వామి, ఆర్. అంజయ్య చారి, బోల్గురి నరసింహ, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, టి. వెంకటేశ్వర్లు, తూము బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవి ,జర్నలిస్ట్, కథ రచయిత, సామాజిక ఉద్యమ కార్యకర్త షేక్ యూసుఫ్ బాబాకు సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఆధునిక భారతీయ సాహిత్య రంగంలో విశిష్ట స్థానం సంపాదించిన ప్రముఖ తెలుగు కవి, జర్నలిస్ట్, కథా రచయిత, సామాజిక మరియు దళిత ఉద్యమ కార్యకర్త షేక్ యూసుఫ్ బాబా (స్కైబాబా) ని నల్గొండలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ ఎం. మసీఉద్దీన్, అడ్వొకేట్ నజీర్ ఉద్దీన్, అడ్వొకేట్ డా. ఎం. ఉమర్, అడ్వొకేట్ కట్టాల శివ (అధ్యక్షుడు, ఎస్సీ/ఎస్టీ విద్యార్థి సంఘం), అమృత రాజ్ (జిల్లా అధ్యక్షుడు, మానవ పరిరక్షణ సమితి), సునీల్ (కార్యదర్శి, మానవ పరిరక్షణ సమితి), అర్జున్ (ఉపాధ్యక్షుడు, ఎస్సీ/ఎస్టీ విద్యార్థి సంఘం), ముఫ్తీ అఫ్రోజ్ ఖాన్, మౌలానా షేక్ ఫరీద్ సాహెబ్, హాఫీజ్ సయ్యద్ జీషాన్ ఉల్లా, మహమ్మద్ మొహియుద్దుల్లా (ఇంగ్లీష్ లెక్చరర్ ఉ యాంకర్), కాకతీయ సిమెంట్స్‌కు చెందిన మహమ్మద్ షఫీ ఉద్దీన్, షఫీ నవాజ్ ఖాన్, వి. రాకేష్ (ఎక్స్‌పోర్ట్--ఇంపోర్ట్ వ్యాపారవేత్త), బహుజన్ ఉద్యమకారుడు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.స్కైబాబా ఆధునిక భారతీయ సాహిత్యంలో విశిష్ట వ్యక్తిత్వం. ఆయన ప్రముఖ తెలుగు కవి, జర్నలిస్ట్, కథా రచయితగా విశేష గుర్తింపు పొందారు. సామాజిక న్యాయం, దళిత హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమకారుడిగా ప్రసిద్ధి చెందారు. చమన్ పత్రికకు ప్రధాన సంపాదకులుగా,




ముల్కే పత్రిక స్థాపకులుగా, అలాగే ముస్లిం రిజర్వేషన్ ఉద్యమానికి ఆద్యులలో ఒకరిగా విశేష సేవలందించారు.సాహిత్య రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలు, సామాజిక ఉద్యమాలలో ఆయన పోషించిన కీలక పాత్ర, సమాజానికి అందించిన అమూల్యమైన సేవలను గుర్తిస్తూ ఈ ఘన సన్మానం నిర్వహించారు.

## టీచర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలి...బిజెపి




నారాయణపేట జూలై 22:నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని కొత్త పారేవుల పాఠశాలలో ఎస్ జీ టి ఉపాధ్యాయుడు శ్రీధర్ చిన్నారి విద్యార్థులతో ప్లే కార్డులు పట్టించి దేశ ప్రధాని నరేంద్రమోడీ కి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం విద్రుహమని బిజెపి నాయకులు పేర్కొన్నారు.విద్యార్థులతో ప్రధానికి వ్యతిరేకంగా స్కూల్లో ఆందోళన చేసిన ఉపాధ్యాయునిపై చర్య తీసుకోవాలని డి ఈ ఓ కు ఫిర్యాదు చేశారు.ఉపాధ్యాయుడు శ్రీధర్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి ఇతర నాయకులు హెచ్చరించారు.

## శ్రీ మడేలేశ్వర స్వామి బోనాల మహోత్సవం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 22 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లిమండలం,వడ్కాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ మడేలేశ్వర స్వామి బోనాల మహోత్సవం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ వ్యవహారంపై కలెక్టర్ తో కాంగ్రెస్ నేతల చర్చ

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌తో తీవ్ర దుష్ఫలితాలు

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

కలెక్టర్‌కు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వివరణ

కొత్తూర్ జులై 22 ( లోకల్ గైడ్)సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజలు, రైతులు, పరిసర గ్రామాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డంపింగ్ యార్డ్ వల్ల కలిగే దుష్ఫలితాలను వివరిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి ప్రజెంటేషన్ ఇచ్చి వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం, చెత్త నుంచి వెలువడే రసాయనాలు, విషపదార్థాలు నేలలోకి చేరి వ్యవసాయ భూముల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా చెత్త కుళ్లడం ద్వారా వెలువడే దుర్వాసన, హానికర వాయువుల కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ పరిసరాల్లో దోమలు, ఈగలు, కీటకాలు పెరిగి అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. చెత్త నుంచి వచ్చే లీచేట్ (కలుషిత ద్రవం) భూమిలోకి చొచ్చుకుపోతే బోర్లు, బావులు, చెరువులు, ఇతర నీటి వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే డంపింగ్ యార్డ్‌కు ప్రతిరోజూ భారీ వాహనాల రాకపోకలు పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు, దుమ్ము కాలుష్యం, శబ్ద కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో జనాభా పెరిగే కొద్దీ చెత్త పరిమాణం పెరిగి సమస్య మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నాం: కలెక్టర్ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంశంపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ జేఏసీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల అభ్యంతరాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తున్నట్లు కలెక్టర్ సూచనప్రాయంగా వెల్లడించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. దీంతో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంలో సానుకూల పరిణామాలు చోటుచేసుకుంటాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. డంపింగ్ యార్డ్‌ను అంగీకరించే ప్రసక్తే లేదుసిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, భూగర్భ జలాలను కాపాడేందుకు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి అధికారికంగా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరారు. అవసరమైతే ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు జెడ్పిటిసి మాజీ సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డి, జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,కొత్తూరు పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,సీనియర్ నేత రవికుమార్ గుప్తా,సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్,ఏనుగు మడుగు తాండ సర్పంచ్ గోవింద్ నాయక్,శేరిగూడభద్రాయపల్లి సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి, కొడచర్ల తాండ సర్పంచి విష్ణు శాంతి నాయక్,ఎమ్మే బాలరాజ్,రాసుల జంగయ్య, ఖాజా,లింగారం సురేష్ గౌడ్, శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం అని,నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,ప్రధాని మోదీ,కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా లు బాధ్యత వహించి రాజీనామా చేయాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ,పార్లమెంట్ సభ్యులు ప్రియంగా గాంధీల అరెస్టులకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే గడ్డం వినోద్,జిల్లా డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి కాశీపాక రాజేష్ సమక్షంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ల ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కాంటా చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ప్రతిపక్ష నాయకుల అరెస్టు,నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల,ప్రజా సమస్యలపై పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లేనని అన్నారు.బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తు నరరూప రాక్షస అవతారం ఎత్తి మోదీ,అమిత్ షా లు ప్రతిపక్షం గొంతును నొక్కేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆరోపించారు.రైతు,యువత,నిరుద్యోగ,మహిళా సమస్యలపై ప్రశ్నించినందుకు తమ నేత రాహుల్ గాంధీని టార్గెట్ చేయడం ప్రజాస్వామ్యానికి బిజెపి మోడీ అమిత్ షా చేస్తున్న అవమానం అని అన్నారు.తమ నేత దేశంలోని కోట్లాది ప్రజల ఆశలకు ప్రతిరూపం అని ఆయన అరెస్టుతో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మరింత ఉత్సాహంతో ప్రజల కోసం పోరాడుతాం తప్ప వెనకడుగు వెయమని అన్నారు.తమ నేత,విద్యార్థులకు బేషరతుగా క్షమాపణ చెప్పి బిజెపి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,ప్రధాని,కేంద్ర హోమ్ మంత్రిలు వెంటనే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల శంకర్,రొడ్డ శారద,దెబ్బెటి రమేష్,దావ రమేష్,ఆకాష్,ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్




సత్తుపల్లి :లోకల్ గైడ్ :ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ గారి ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ గారు మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులు తమ హక్కుల కోసం, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం శాంతియుతంగా గొంతెత్తడం ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రశ్నించే వారిని అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, విద్యార్థులు మరియు యువత ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ గారు మాట్లాడుతూ, సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమం, యువత చేపడుతున్న పోరాటాలు దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడే ఉద్యమాలని అన్నారు. ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థులు, యువతకు అండగా నిలుస్తున్న ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారిపై జరిగిన అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మకు ఆషాడ ప్రత్యేక పూజలు....



లోకల్ గైడ్ మాదాపూర్ : మాదాపూర్ గుట్టల బేగంపేట్ కాకతీయ హిల్స్ లోని శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి ఏటా ఆషాడ మాసంలో జరిగే ఈ ప్రత్యేక పూజలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు వస్తుంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వాసంతో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మకు మొక్కులు తీర్చుకున్న ఆటో యూనియన్ నాయకులు



కాటారం, లోకల్ గైడ్ కాటారం మండలం దామరకుంట గ్రామంలో నెలకొని ఉన్న పోచమ్మ తల్లి ఆలయంలో అన్నపూర్ణ ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారుఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పోచమ్మ తల్లి అనుగ్రహంతో ఆటో కార్మికుల కుటుంబాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, వృత్తిలో మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థించినట్లు తెలిపారు ప్రజలకు నిత్యం సేవలందించే ఆటో కార్మికులకు అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని, యూనియన్ సభ్యులందరిలో ఐక్యత సేవాభావం మరింత పెంపొందాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఆటో యూనియన్ అధ్యక్షుడు కేతిరి రాజు, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు ముద్దం కుమార్ యాదవ్, ముద్దం పర్వతాలు యాదవ్,కోళ్ల మల్లయ్య, కోరవేణి రాజేందర్, గద్దె రాజు రెడ్డి, రామ్ శెట్టి చంటి, రామ్ శెట్టి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు....

## రూ. 29 లక్షలతో మహిళా పోలీస్ స్టేషన్ వెయిటింగ్ హాల్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు

పారిశ్యుద్ధం మెరుగుదలకు నూతన జేసీబి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 22 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లోని మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో 29 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్ ను స్థానిక నాయకులతో పోలీస్ అధికారులతో ప్రారంభం చేసి అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్లో 43 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన జేసీబి వాహనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్లో మున్సిపల్ నుండి 29 లక్షల రూపాయలతో షెడ్ నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడంతో పాటు మొక్కలు నాటడం జరిగింది అలాగే రాబోయే రోజుల్లో పెద్దపల్లి మున్సిపల్లో దశల వారిగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో మున్సిపల్ పరిధిలో ఏమైనా కార్యక్రమాలు చేయాలంటే జేసీబీ అద్దెకు తెచ్చుకునే పరిస్థితి ఉండేదని దాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కే స్వంతగా 43 లక్షల రూపాయలతో జేసీబీ కొనుగోలు చేసుకొని ప్రారంభించుకోవడం జరిగింది అనంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు అలాగే మహిళా పోలీస్ స్టేషన్ కి పెద్దపల్లి జిల్లా మొత్తంలో 14 మండలాలు, 4 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నుంచి పెద్ద ఎత్తున బాధితుల రావడం జరుగుతుంది కాబ్బటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీపీ పోలీస్ బృందం ఆలోచన మేరకు 29 లక్షలతో షెడ్ నిర్మాణం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు అవసరాల నిమిత్తం అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి రాబోయే సంవత్సర కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, బస్సు డిపో, కోర్టు బైపాస్ రోడ్డు పనులుజరుగుతున్నాయని అలాగే పెద్దపల్లి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకుల నిర్మాణం మరియు త్రాగు నీటి సమస్య లేకుండా పైపు లైన్స్ వేయడం జరుగుతుందని ప్రజలందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాశరథి జయంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. ఎల్బీనగర్ కొత్తపేట లోని కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో దాశరధి కృష్ణమాచార్య పటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించడం జరిగినది. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మహనీయుడు కృష్ణమాచార్యులు జయంతి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు , డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, దేవులపల్లి రంగారావు, ఊరే ప్రసాద్ రావు, గూడా రాజేశ్వరరావు, గూడా జయరాం, దేవులపల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అసహనంతోనే ప్రధాని ఇంటి ముందు కాంగ్రెస్ ఆందోళన



నారాయణపేట జూలై 22: దేశంలో ఎక్కడ స్థానం లేక అసహనంతో కాంగ్రెస్ జాతీయ నాయకులు ప్రధాని నరేంద్రమోడీ ఇంటి ముందు హై సెక్యూరిటీ జోన్ నియమాలను ఉల్లంఘించి ఆందోళన చేపట్టిందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, అదనపు న్యాయవాదులు నందు నామాజీ, కర్మన్నగౌడ్ అన్నారు.బుధవారం వారు నారాయణపేటలో విలేకరుల తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని విమర్శించా రు.కాంగ్రెస్ పార్టీ దిన దినానికి దేశంలో అడ్రస్ గల్లంతు అవుతుండడంతో అసహనంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు.దేశ భద్రతను విచ్చిన్నం చేసే కుట్ర కు పూనుకుంటున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటు న్నప్పటికీ కాంగ్రెస్ అప్రజా స్వామికంగా వ్యవహరి స్తున్నదని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద అరాచకంగా వ్యవహరించి రాష్ట్రంలో శాంతి యుతం గా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచం దర్ రావు ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయ డం ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరి కిపంద చర్య. ఒకవైపు ఢిల్లీ లో ప్రజాస్వామ్యం ముసు గులో విధ్వంసాలు సృష్టి స్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిప క్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

## వరకట్న వేధింపుల వల్ల, భార్య మృతికి కారణమైన భర్తకి 10 సంవత్సరాల జైలు శిక్ష

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్గొండ జిల్లా కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో 2015 సంవత్సరంలో నమోదైన వరకట్న వేధింపులు, మరణానికి సంబంధించిన కేసులో నిందితుడికి నల్గొండ మహిళా కోర్టు కమ్ 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి కఠిన కారాగార శిక్ష విధించారు. కట్టంగూర్ పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 54/2015, ఎస్సీ నంబర్ 104/2017లో భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి ) సెక్షన్ 304(బి) మరియు వరకట్న నిషేధ చట్టం సెక్షన్ 3, 4 కింద నమోదు చేసిన కేసును విచారించిన న్యాయస్థానం, నిందితుడు సురారపు సైదులు (వయస్సు 25 సంవత్సరాలు), నివాసం యర్రసానిగూడెం గ్రామం, కట్టంగూర్ మండలం, దోషిగా నిర్ధారించింది.విచారణ అనంతరం నిందితుడికి ఐపిసి సెక్షన్ 304(బి) కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అదేవిధంగా వరకట్న నిషేధ చట్టం సెక్షన్ 4 కింద 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది.కోర్టు విధించిన రెండు శిక్షలు ఏకకాలంలో అమలులో ఉండనున్నాయి.ఈ కేసు దర్యాప్తును అప్పటి దర్యాప్తు అధికారులు ఎం. విజయ ప్రకాష్, ఎస్ఐ, కట్టంగూర్, బి. రాములు నాయక్, ఎస్డీపీఓ, నల్గొండ మరియు ఎస్. సుధాకర్, ఎస్డీపీఓ, నల్గొండ సమర్థవంతంగా నిర్వహించారు. కోర్టులో ప్రభుత్వ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణి దామోదరం మరియు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకట రమణా రెడ్డి వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, మహిళలపై జరిగే వేధింపులు, వరకట్న వేధింపులు, గృహ హింస వంటి నేరాల పట్ల పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు లైజన్ అధికారులు మరియు ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం -- సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు: డీఎంహెచ్‌వో డా. ధనరాజ్



సిద్దిపేట, జూలై 22(లోకల్ గైడ్): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి ఆరోగ్య సిబ్బంది బాధ్యత అని జిల్లా వైద్య ఽ ఆరోగ్యశాఖ అధికారి డా. సి.హెచ్. ధనరాజ్ అన్నారు. బుధవారం ఇబ్రహీంనగర్ పీహెచ్‌సీ పరిధిలోని అనంతసాగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఆరోగ్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు.వ్యాధి నిరోధక టీకాలు అర్హులైన ప్రతి చిన్నారికి 100 శాతం పూర్తి చేయాలని, రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రక్త నమూనాలను సకాలంలో టీ–హబ్‌కు పంపడంతో పాటు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.పాఠశాలలు, హాస్టళ్లను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థుల్లో అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని, జ్వర లక్షణాలతో వచ్చే వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలని సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం లేదా ఆలస్యంగా విధులకు హాజరయ్యే సిబ్బందిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎంఎల్‌హెచ్‌పీ రజిత, ఆరోగ్య కార్యకర్తలు సావిత్రి, కవిత, ఆశా కార్యకర్తలు అరుణ, జమున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు

లోకల్ గైడ్. ఖమ్మం ప్రతివారం గాంధీభవన్‌లో ప్రజలతో మంత్రుల ముఖాముఖిక్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలిప్రధాని మోదీ, విద్యామంత్రి ప్రధాన్ రాజీనామా చేయాలిపదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకులకు ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం ఉండేదికాదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అన్నారు. మంత్రుల కూడా ప్రజలకు అందుబాటులో ఉండేవారుకాదని అన్నారు. బుధవారం నాడు గాంధీభవన్‌లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రిగారు పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు ప్రతివారం క్యాబినెట్‌లో ఒక మంత్రి ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తు వీలైనంతవరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు నిర్వహించిన ముఖాముఖిలో చాలా వరకు ఇండ్ల గురించి దరఖాస్తులు వచ్చాయన్నారు.పేదవారి ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రభుత్వంలోనే తమ సొంతింటి కల నెరవేతుందనే ఆశతో ప్రజలు ఉన్నారు. వారి ఆశలకు అనుగుణంగా తమ ప్రభుత్వం మొదటి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలు మొత్తం 7 లక్షల ఇండ్లను మంజూరు చేసిందన్నారు.గడచిన పది సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదలకు అరకొరగా నగరానికి 30–40 కిలోమీటర్ల దూరంలో ఇండ్లు నిర్మించిందని ఫలితంగా తమ జీవనోపాధి దెబ్బతింటుందన్న ఆందోళనతో పేదలు ఆ ఇళ్లల్లో అడుగుకూడా పెట్టలేదన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా పేదవాడు పుట్టి పెరిగిన చోటే నివాసం కల్పించాలన్న ఆలోచనతో నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు నిర్మించబోయే ఇండ్ల విలువ 40 నుంచి కోటి రూపాయిల వరకు ఉంటుందని ఇంటిస్థలంలో వాటా కూడా కల్పిస్తున్నామని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్‌గా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ ఇండ్ల కోసం మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించిన వచ్చిన దరఖాస్తుల్లో పరిష్కరించగలిగిన అన్నింటికీ పరిష్కారం చూపిస్తామన్నారు. దేశంలో యువతను దెబ్బతీసిన నీట్ పరీక్ష లీకేజీపై శాంతియుతంగా ఢిల్లీలో ధర్నా చేస్తున్న యువతపైన, మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జన్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీలపై లాఠీఛార్జి చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక పార్లమెంటును పలుమార్లు వాయిదా వేయడం, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ చేతకానితనాన్ని ఎత్తిచూపుతుందన్నారు. తక్షణమే ప్రధాని మోదీ, మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎఐసిసి పిలుపు మేరకు ఈరోజు హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించామని, నీట్ పరీక్ష రాసిన 22 లక్షల మంది అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి- మండల అధికారులకు కలెక్టర్ ఆదేశం

చిన్నకోడూరు మండలంలోని పలు గ్రామాల ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్ హైమావతి



సిద్దిపేట,జూలై 22(లోకల్ గైడ్): చిన్నకోడూర్ మండలంలోని పలు ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతగిరి రిజర్వాయర్ సమీపంలోని కిస్టాపూర్ గ్రామ శివారులో ఇల్లంతకుంట వెళ్లే రహదారి పక్కన ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ భూమికి వెంటనే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని, ఆక్రమణలకు అవకాశం లేకుండా నిరంతరం నిఘా ఉంచాలని తహసీల్దార్ సలీంకు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం మండలంలోని అల్లీపూర్ శివారులో అనంతగిరి రిజర్వాయర్ సమీపంలో ఉన్న నీటిపారుదల శాఖకు చెందిన భూమిని కూడా పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు వాటిని ప్రజా ప్రయోజనాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆపద మిత్ర వాలంటీర్లకు 29న కిట్లు పంపిణీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 22 : అనుకోని రీతిలో సంభవించే ప్రకృతి విపత్తుల సమయాలలో ప్రజలకు సహాయపడేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపద మిత్ర వాలంటీర్లకు 14 వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని డీ.ఆర్.డీ.ఓ, ఆపద మిత్ర నోడల్ అధికారి సాయన్న తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఈ నెల 29వ తేదీన ఉదయం 10.00 గంటలకు కిట్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లకు ఈ కిట్లు అందజేస్తామని అన్నారు. వాలంటీర్లు తమ గుర్తింపు కార్డులతో హాజరై కిట్లు పొందాలని నోడల్ అధికారి సాయన్న సూచించారు.

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



అక్బర్‌పేట భూంపల్లి, జూలై 22 (లోకల్ గైడ్): నీట్ పేపర్ లీక్ ఘటనపై నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, అలాగే విద్యార్థులకు మద్దతుగా శాంతియుత నిరసన చేపట్టిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపిస్తూ అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండా శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులకు అండగా నిలిచిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, అన్నబోనే చంద్రశేఖర్, నగరం ఉపసర్పంచ్ జీడిపల్లి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, పోతారం ప్రతాప్, పెరిక మధు, వడ్ల ప్రభాకర్, యాదగిరి, కోరంద రవీందర్ రెడ్డి, ఉత్తమ్ నరేష్, బాల్తి వెంకటేశం, కోనపురం బాలు, ప్రదీప్ రెడ్డి, ఎండీ సాదిక్, నిఖిల్, బేగంపేట ముత్యాలు, బాల్‌రెడ్డి, ఆగని కనకయ్య, స్వామి, గడ్డం స్వామి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాతవాహన ఇంజినీరింగ్ విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలి -- హాస్టల్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, జూలై 22(లోకల్ గైడ్): హుస్నాబాద్ శాతవాహన ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల తాత్కాలిక వసతి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణంలోని 20వ వార్డులో ఉన్న రైతు బజార్ భవనంలోని మొదటి, రెండవ అంతస్తులను సందర్శించి విద్యార్థుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు, కళాశాల యాజమాన్యానికి పలు సూచనలు చేశారు.శాశ్వత ఇంజినీరింగ్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ భవనంలోనే విద్యార్థులకు తాత్కాలిక వసతి కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, నాణ్యమైన భోజనం తదితర అన్ని సౌకర్యాలను శాతవాహన ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంతో సమన్వయం చేసుకుని సక్రమంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్, శాతవాహన ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారాని కృషి చైర్ పర్సన్ కొండా శ్వేత



నారాయణపేట జూలై 22:నారాయణపేట పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారాని కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోనిశాసన్‌పల్లి రోడ్డులో నూతన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు.పట్టణంలోని శాసన్‌పల్లి రోడ్డులో చాలా కాలంగా నెలకొన్న తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం వంటి సమస్యలను పరిష్క రించేందుకు ఏర్పాటు చేసిన నూతన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించడం జరిగింద న్నారు.ప్రజలకు నిరంతరా యంగా నాణ్యమైన విద్యు త్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల శాసన్‌పల్లి రోడ్డులోని స్థానికులకు నెలకొన్న విద్యుత్ సమస్యలు గణనీ యంగా తగ్గి, మెరుగైన విద్యుత్ సరఫరా అందు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవా సులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలి: ఆర్ఐ విజయ్ భాస్కర్



నారాయణపేట జూలై 22:పోలీసులు వృత్తి నైపుణ్యం మరింత పెంచుకోవాలని ఆర్ ఐ.విజయభాస్కర్ సూచించారు.జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తు న్న పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించ డం, శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరచడం, ఆయు ధాల వినియోగంలో మరిం త ప్రావీణ్యం సాధించడం లక్ష్యంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, ప్రతి పోలీసు సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటిక ప్పుడుమెరుగుపరుచుకుంటూ ఆధునిక పోలీసింగ్‌కు అనుగుణంగాపనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఆత్మవిశ్వా సంతో పాటు ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన, నైపుణ్యం కలిగి ఉండడం అత్యంత అవసరమన్నారు.ప్రతి పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, పరేడ్, డ్రిల్, ఫైరింగ్, వెపన్ హ్యాండ్లింగ్ వంటి అంశాల్లో నిరంతరం సాధన చేయా లని తెలిపారు. శిక్షణద్వారా అత్యవసర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు.పోలీసు శాఖలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూ ర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చని అన్నారు.అంతేకాకుండా, చట్టాలపై అవగాహ న,ఆధునిక దర్యాప్తు విధానాలు, ప్రజా సంబం ధాల మెరుగుదల, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా ప్రతి పోలీసు సిబ్బంది పెంపొం దించుకోవాలని సూచిం చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణ లో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించా లని పిలుపునిచ్చారు.ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ హెడ్ కానిస్టేబుల్ రాములు పోలీ సు సిబ్బందికి డ్రిల్, వెపన్ హ్యాండ్లింగ్, క్రమశిక్షణ, శారీ రక దారుఢ్యం తదితర అంశాలపై శిక్షణ అందిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్సై శిరీష, ట్రైనర్ హెడ్ కానిస్టేబుల్ రాములు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేట అసెంబ్లీ ఎస్ ఐ ఆర్ పై ఆర్డీఓ సమీక్ష



నారాయణపేట జూలై 22:,నారాయణపేట నియోజకవర్గానికి సంబం ధించిన ప్రత్యేక ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ అఖిలపక్ష సమావేశం నిర్వహించి బుధవారం సమీక్షించారు.ఈ సమావేశంలో, సర్ కార్యక్ర మం కింద గణన పత్రాల ఆన్‌లైన్ డిజిటలైజేషన్ ప్రస్తుతం పురోగతిలో ఉందని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలి యజేశారు.డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీ య పార్టీలు పూర్తి సహకా రం అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కోరారు.73-నారాయణపేట అసెం బ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,42,773 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,88,944 దరఖాస్తులు డిజిటలైజ్ చేయబడ్డాయనీ యు ఈ ఎఫ్లతో కలిపి మొత్తం 84.78 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయిందన్నారు.ఇంకా 36,944 దరఖాస్తుల పరిశీ లన పెండింగ్‌లో ఉందనీ తెలిపారు.ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం




లోకల్ గైడ్. తల్లాడ. తల్లాడ ...ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి విమర్శించారు.నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో విద్యార్థులు నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌పై పోలీసుల బలప్రయోగాన్ని ఖండిస్తూ బుధవారం తల్లాడ మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, 2014 నుంచి బీజేపీ పాలనలో అనేక పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం వల్ల కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు.ఈ ఏడాది నీట్ పరీక్ష పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర అనిశ్చితికి గురయ్యారని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలపై స్పందిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరిన ప్రముఖ పర్యావరణవేత్త, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన న్యాయమైన పోరాటానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు చలమాల విట్టల్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, వేలాద్రి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోండి: ఈగల్ ఫోర్స్ డీఎస్పీ సోమనాథం పిలుపు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 22: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), నిజామాబాద్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా గిర్‌రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిజామాబాద్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ ఈగల్ ఫోర్స్ డీ ఎస్పీ ఎం. సోమనాథం మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మంచి స్నేహాలను ఎంచుకుని విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, కఠిన అమలు చర్యలను సమర్థవంతంగా కొనసాగిస్తోందని తెలిపారు. కేవలం సరదాగా మాదకద్రవ్యాలను ఒకసారి వినియోగించినా అది వ్యసనానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాబోయే ఐదు నుంచి ఏడు సంవత్సరాలను విద్య, నైపుణ్యాభివృద్ధికి అంకితం చేసి, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని, సానుకూల స్నేహ వాతావరణాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ జీవితాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి రాయబారులుగా మారాలని పిలుపునిచ్చారు. తోటి వారి ఒత్తిడికి లొంగకుండా కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రతీ ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ సాధనలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని కోరారు.శివచరణ్ రెడ్డి, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్, సీబీసీ, నిజామాబాద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి వల్ల ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు, ఆరోగ్య సమస్యలపై యువతలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. "డ్రగ్స్‌కు నో... జీవితానికి యెస్" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టి నషా ముక్త్ భారత్ అభియాన్ విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు.సందీప్, సబ్ ఇన్‌స్పెక్టర్, ఈగల్ ఫోర్స్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా సమకూరే నిధులు నేర, ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించబడుతున్నాయని తెలిపారు. డ్రగ్ మాఫియా ప్రధానంగా యువతనే లక్ష్యంగా చేసుకుంటుందని, అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా సాంగ్ అండ్ డ్రామా బృందం ప్రదర్శించిన పల్లె సుద్దులు జానపద కళారూపం ద్వారా నషా ముక్త్ భారత్ అభియాన్ సందేశాన్ని ఆకట్టుకునే రీతిలో ప్రజలకు చేరవేసింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు నహీదా బేగం, అధ్యాపకులు, మోహన్ దాస్, ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్, ఆకాశవాణి, అలాగే 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ

(సర్ ) లో అర్హత ఉన్న ప్రతి ఓటరు నమోదయ్యేలా చర్యలు.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వంద శాతం డిజిటలైజేషన్ కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై- 22:లోకల్ గైడ్ :ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు ఆగస్టు, 3 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 3 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, ఆగస్టు 10 న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి అక్టోబర్ 12 న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43,781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 10,15,693 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 81.66 శాతం పురోగతికి సమానమని, ఇంకా 2,28,088 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పత్రాల కోసం ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖల ద్వారా వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి కావాలంటే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజల నుంచి తిరిగి సేకరించేందుకు సహకరించాలని, ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వీలైనంత ఎక్కువ మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా అందరూ కృషి చేయాలని, తక్కువ సంఖ్యలో మాత్రమే మ్యాపింగ్ కాని ఓటర్లు మిగిలితే వారికి అవసరమైన పత్రాలు సేకరించి తుది జాబితాలో చేర్చడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు మంకెన రమేష్, కె. వెంకట్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి పనులను నిరంతరం ఫాలో అప్ చేయాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

పోడు పట్టాలపై క్షేత్ర స్థాయి విచారణ చేపట్టాలిపర్యాటక అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేయాలి పోడు పట్టాలు, పెండింగ్ టూరిజం శాఖ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై -22:లోకల్ గైడ్ :పోడు పట్టాలపై విచారణ కమీషన్ ద్వారా క్షేత్ర స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు.జిల్లాలో అటవీ హక్కుల (=శీఖీ=) పట్టాలు, పాలేరు సరస్సు అభివృద్ధి, వైరా రిజర్వాయర్ బండ్ అభివృద్ధి, పర్యాటక ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ భద్రాచలం పిఓ రాహుల్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ భూములపై ఎలాంటి కొత్త ఆక్రమణలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అటవీ హక్కుల చట్టం (=శీఖీ=ూవ్)ను పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత లేని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను రద్దు చేసే ప్రక్రియలో తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలని స్పష్టం చేశారు. పట్టాలు మంజూరు చేసే సమయంలో అనుసరించిన ప్రతి దశను రద్దు ప్రక్రియలో కూడా పాటించాలని, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలలో ప్రాథమికంగా అర్హత లేని పట్టాలున్న గ్రామాల్లో వెంటనే గ్రామ స్థాయిలో విచారణ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్థానిక గ్రామ/అటవీ హక్కు దారుల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు.విచారణలో ప్రధానంగా మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీ కావడం, ఒకే అటవీ భూమికి పలువురి పేర్లపై పట్టాలు జారీ కావడం, అసలు పట్టాదారు భూమిలో లేకపోయినా అతని పేరుతో పట్టా కొనసాగడం వంటి అంశాలపై గ్రామస్థాయిలో సమగ్ర విచారణ పూర్తి చేసి వచ్చే శు క్రవారం నాటికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలిజిల్లాకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి పర్యాటక అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వానికి లేఖలు రాయడం మాత్రమే కాకుండా సంబంధిత శాఖలతో నిరంతరం టెలిఫోన్ ద్వారా ఫాలో అప్ చేస్తూ అన్ని అనుమతులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యాటక శాఖ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ప్రతి పనిని నిర్దేశిత గడువుల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ పనికైనా అదనపు భూమి అవసరమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.నీటిపారుదల శాఖ పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే శాఖల మధ్య సమన్వయంతో ఆ భూమిని పర్యాటక శాఖకు బదిలీ చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఒక్క అభివృద్ధి పని కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. శాఖల మధ్య ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బోనకల్, చింతకాని, ముత్తారం పనులను వేగవంతం చేయాలిబోనకల్ మండలంలోని పర్యాటక ప్రాజెక్టుకు స్థల సమస్య ఉన్నందున వెంటనే ప్రత్యామ్నాయ స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. చింతకాని, ముత్తారం సరస్సుల వద్ద పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి అవసరమైన ఎన్‌వోసీలను నీటి పారుదల శాఖ త్వరితగతిన జారీ చేయాలని ఆదేశించారు.పర్యాటక అభివృద్ధి పనుల వల్ల సరస్సుల పూర్తి నీటిమట్టం (ఖీూ), ఆయకట్టు, బండ్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాంకేతికంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. పర్యాటక మౌళిక సదుపాయాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించి పనులు చేపట్టాలని సూచించారు.నాణ్యత ప్రమాణాలలో రాజీ పడొద్దుకొన్ని పర్యాటక అభివృద్ధి పనులను ఇతర ఇంజినీరింగ్ శాఖల ద్వారా అమలు చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే కాంట్రాక్టర్లతో ఒప్పందాలు కుదుర్చుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. టెండర్లు, ఒప్పందాలు పర్యాటక శాఖ ద్వారా నిర్వహించినప్పటికీ పనుల అమలు, వర్క్ రికార్డింగ్, నాణ్యత తనిఖీలు, ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం బిల్లుల నమోదు వంటి బాధ్యతలను సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు నిర్వహించి పర్యాటక శాఖకు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.పాలేరు, వైరా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిపాలేరు సరస్సు అభివృద్ధి పనులకు సంబంధించి సవరించిన అంచనాలు ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు వివరించారు. వచ్చే వారం ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని, అప్పటిలోగా డిజైన్లు, కన్సల్టెన్సీ అంశాలు, పెండింగ్ సాంకేతిక సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు, సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకొని వైరా రిజర్వాయర్ బండ్ వెంట చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు, సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సాంకేతిక అంశాలను పరిశీలించి సాధ్యమైన అభివృద్ధి పనులను గుర్తించి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్‌డీసీ సదానందం, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, తహసీల్దార్లు, ఎంపిడివోలు, అటవీ, రెవెన్యూ, నీటి పారుదల, పర్యాటక శాఖల, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో చెరకు రసం తాగితే డీహైడ్రేషన్, ఎండ దెబ్బ రాకుండా ఆపవచ్చా..?




వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్‌కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్‌ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు.

## హైడ్రేషన్ జరుగుతుందా..

హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్‌ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా శరీరం ఒక లీటర్‌కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది. కానీ ఒక గ్లాస్ చెరకు రసంలో కేవలం 11-17 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది. సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.

## అధికంగా చక్కెర..

ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్‌కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్ స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. యంత్రాలు సరిగ్గా శుభ్రం చేస్తారని నమ్మకం ఉండదు. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.

## ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లు బెటర్..

అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం. దానికి నిమ్మరసం, కొంచెం ఉప్పు కలిపితే శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా సహాయపడే పానీయాలపై దృష్టి పెట్టడం అవసరం. చెరకు రసం తాగితే తక్షణంగా చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ నివారణకు లేదా సరైన హైడ్రేషన్‌కు విశ్వసనీయ పరిష్కారం కాదు. తక్కువ సోడియం, ఎక్కువ చక్కెర, హైజీన్ సమస్యల కారణంగా దీన్ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నిమ్మరసం, ఉప్పు కలిపిన నీరు వంటి సులభమైన పానీయాలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# 60 రోజుల పాటు జంక్ ఫుడ్‌ను మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!



జంక్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మందికి తెలుసు. అయితే దాన్ని పూర్తిగా 60 రోజుల పాటు మానేస్తే శరీరంలో కనిపించని లోతైన మార్పులు జరుగుతాయి. ప్రాసెస్ చేసిన స్నాక్స్, అధిక చక్కెర ఉన్న పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్‌ను ఆపేసినప్పుడు శరీరం దెబ్బతిన్న వ్యవస్థలను మళ్లీ సరిచేసుకోవడం ప్రారంభిస్తుంది. తాజా పరిశోధనలు తెలిపిన ప్రకారం కొద్ది రోజులపాటు జంక్ ఫుడ్‌కు విరామం వల్ల ఆకలి నియంత్రణ, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం, మెటబాలిజం మెరుగుపడటానికి దోహదం చేస్తుందని వెల్లడైంది. మొదట కొన్ని వారాలు శుద్ధి దశలా ఉండగా, తర్వాత శక్తి స్థిరంగా మారుతుంది. 60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేస్తే శరీరంలో ఎటువంటి మార్పులు జరుగుతాయో వైద్యులు వివరిస్తున్నారు.

## అతిగా తినడం తగ్గుతుంది..

60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేయడం వల్ల ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. జంక్ ఫుడ్ వల్ల ఆకలి నియంత్రణ దెబ్బతింటుంది. దీనివల్ల ఎక్కువగా తినే అలవాటు ఏర్పడుతుంది. అయితే 60 రోజుల పాటు దాన్ని మానేస్తే లెప్టిన్, ఘ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు సరిగా పనిచేయడం ప్రారంభిస్తాయి. దాంతో తృప్తి భావం సరిగ్గా తెలుస్తుంది. అలాగే కాలరీలు సహజంగా తగ్గుతాయి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గిస్తే రోజువారీ క్యాలరీలు కూడా ఆటోమేటిక్‌గా తగ్గుతాయి. దాంతో బరువు తగ్గడం, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండడం, శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. జంక్‌ఫుడ్ మానేయడం వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యం మెరుగుపడుతుంది. జంక్ ఫుడ్ గట్‌లో బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. దాన్ని మానేస్తే గట్ లైనింగ్ మళ్లీ బలపడుతుంది, మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభంగా మారుతుంది. అంతేకాకుండా శరీర మెటబాలిజం మెరుగవుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించడం వల్ల మెటబాలిజం సరిగా పనిచేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన శక్తి సమర్థంగా ఉత్పత్తి అవుతుంది.

## మెదడు పనితీరుకు..

ఇక జంక్ ఫుడ్ మానేయడం వల్ల మెదడు పనితీరు కూడా మెరుగవుతుంది. జంక్ ఫుడ్ మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది మెమొరీ, ఆకలి నియంత్రణపై ప్రభావం చూపుతుంది. 60 రోజుల తర్వాత మెదడు మళ్లీ సరిగా స్పందించడం ప్రారంభించి, ఫోకస్ పెరుగుతుంది, అనవసరమైనవి తినాలనే కోరికలు తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గుతుంది. జంక్ ఫుడ్ వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది గుండె జబ్బులు, ఇతర సమస్యలకు దారి తీస్తుంది. రెండు నెలలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, చర్మం మెరుగుపడటం, ఉబ్బరం తగ్గడం, కీళ్ల నొప్పులు తగ్గడం వంటి ప్రయోజనాలు కనిపిస్తాయి. 60 రోజులు జంక్ ఫుడ్ మానేయడం కొంచెం కష్టంగా అనిపించినా, శరీరం చాలా త్వరగా ధన్యవాదాలు చెబుతుందని, బయట కనిపించే మార్పుల కంటే లోపల జరిగే మార్పులే ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనవని నిపుణులు తెలియజేస్తున్నారు.

# పచ్చి మామిడి వర్సెస్ మామిడి పండు.. ఏయే పదార్థాల తయారీకి వేటిని వాడాలి..




మామిడి సీజన్ ప్రారంభమైతే మార్కెట్లు పచ్చి మామిడిపండ్ల నుంచి పండిన తీయని మామిడిపండ్లతో నిండిపోతాయి. ప్రతి ఒక్కరు వారికి నచ్చినవి కొనుగోలు చేసి వాటి రుచిని ఆస్వాదిస్తూ ఉంటారు. ఈ రెండింటికీ ప్రత్యేకమైన రుచి ఉండడంతోపాటు వంటల్లో వీటి ఉపయోగం కూడా వేరుగా ఉంటుంది. పచ్చి మామిడి తియ్యని, పులుపు రుచిని అందిస్తే, పండిన మామిడి సహజమైన తీపి, మృదుత్వాన్ని అందిస్తుంది. అందువల్ల వీటిని ఒకే పండుగా కాకుండా, వేర్వేరు పదార్థాలుగా చూడటం ఉత్తమం. పచ్చి మామిడి ప్రధానంగా పులుపు, కరకరలాడే టెక్చర్‌తో ఉంటుంది. అందుకే వంటల్లో తాజాదనాన్ని తీసుకురావడానికి ఇది ఉపయోగపడుతుంది. వేసవిలో పచ్చి మామిడి ఉల్లాసాన్ని పెంచే రుచిని అందిస్తుంది. పచ్చి మామిడితో చేసే వంటల్లో ఆవకాయలు, పచ్చళ్ళు ముఖ్యమైనవి. కాయ గట్టిగా ఉండటం వల్ల మసాలాలు, నూనె కలిసిపోతాయి. పచ్చి మామిడి చట్నీలు కూడా భోజనానికి రుచిని పెంచుతాయి.

## ఆమ్ పన్నా ఆరోగ్యకరం..

సలాడ్లు, కచుంబర్‌లలో తురిమిన పచ్చి మామిడి కలిపితే రుచిలో ప్రత్యేకమైన మార్పు వస్తుంది. క్యారెట్, కీరదోసకాయ, పల్లీలు వంటి పదార్థాలతో కలిపితే కరకరలాడే, రుచికరమైన మిశ్రమంగా మారుతుంది. దాల్, కర్రీలలో కూడా పచ్చి మామిడి ఉపయోగిస్తారు. ఇది వంటకానికి తేలికపాటి పులుపును అందించి, రుచిని సమతుల్యం చేస్తుంది. కొబ్బరి ఆధారిత కర్రీల్లో ఇది తేలికపాటి తీపి-పులుపు సమతుల్యతను కలిగిస్తుంది. అలాగే వేసవిలో పచ్చి మామిడితో చేసే పానీయాల్లో ఆమ్ పన్నా ముఖ్యమైనది. ఇది శరీరానికి చల్లదనం ఇవ్వడంతోపాటు తక్షణ శక్తిని అందిస్తుంది. బెల్లం, మసాలాలు కలిపి తయారు చేసే ఈ పానీయం వేసవిలో ప్రత్యేకమైన ఉపశమనాన్ని ఇస్తుంది.

## అల్పాహారంగా పనిచేసే మామిడి పండ్లు..

ఇక పండిన మామిడి తీపి, సువాసన, మృదుత్వంతో వంటల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీన్ని డెజర్ట్స్‌లోనూ, పానీయాల్లోనూ విస్తృతంగా ఉపయోగిస్తారు. శ్రీఖండ్, కలాకండ్ వంటి మిఠాయిల్లో పండిన మామిడి అద్భుతంగా సరిపోతుంది. మామిడిని క్రీమ్‌తో కలిపినా, కేకులు, మఫిన్స్‌ల్లో వాడినా ప్రత్యేకమైన రుచి ఇస్తుంది. స్మూతీలు, లస్సీలు, బౌల్స్‌లో పండిన మామిడి గట్టిగా, క్రీమీ టెక్చర్‌ను ఇస్తుంది. పెరుగు, పాలు లేదా కొబ్బరితో కలిపి తీసుకుంటే పోషకాహారంగా ఉంటుంది. ఇవి వేసవిలో త్వరగా తయారయ్యే అల్పాహారంగా కూడా ఉపయోగపడతాయి. పండిన మామిడితో సాల్సాలు, టాపింగ్స్ కూడా తయారు చేయవచ్చు. ఉల్లిపాయలు, కొత్తిమీర, నిమ్మరసం, మిరపకాయలతో కలిపితే తీపి-కారం సమతుల్యతతో వంటకానికి కొత్త రుచిని అందిస్తుంది. కొన్ని ప్రాంతీయ కర్రీల్లో కూడా పండిన మామిడి వాడతారు. బెంగాలీ, గోవా వంటల్లో ఇది మసాలాలతో కలిసిపోతూ తేలికపాటి తీపి రుచిని ఇస్తుంది. పచ్చి మామిడి ఉత్సాహం, పులుపు, కరకరలాడే గుణాన్ని ఇస్తే, పండిన మామిడి తీపి, మృదుత్వం, సంతృప్తిని అందిస్తుంది. వంటకానికి అవసరాన్ని బట్టి వీటిని ఎంచుకుంటే ప్రతి వంటకాన్ని ప్రత్యేకంగా మార్చుకోవచ్చు. వేసవి కాలంలో ఈ రెండు రకాల మామిళ్లతో ఎన్నో రుచికరమైన వంటకాలు సిద్ధం చేసుకోవచ్చు.

# ప్రకృతి వ్యవసాయంపై నీతి ఆయోగ్ కరదీపిక

**ప్రకృతి సేద్య పద్ధతులపై ప్రామాణిక శిక్షణా మాన్యువల్‌ను వెలువరించిన నీతి ఆయోగ్**

**22 రకాల పంటల్లో ప్రకృతి సేద్య పద్ధతులపై పూర్తి సమాచారం**

**రసాయనిక-సేంద్రియ-ప్రకృతి సేద్యాల మధ్య వ్యత్యాసాలపైనా వివరణ**



ప్రకృతి వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా వ్యాప్తిలోకి తేవాలన్న లక్ష్యంతో సమగ్రమైన ట్రైనింగ్ మాన్యువల్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ఇటీవలే వెలువరించింది. 'రైతులకు సాధికారత కల్పించటం: ప్రకృతి వ్యవసాయ శిక్షణా కిట్ -- ఉత్తమ పద్ధతుల మార్గదర్శిని' పేరుతో రూపొందించారు. ప్రకృతి సేద్య మూల సూత్రాలతో పాటు.. ముఖ్యమైన 22 రకాల పంటల సాగులో క్షేత్రస్థాయిలో ఆచరించదగిన ప్రామాణిక ప్రకృతి సేద్య పద్ధతులను పొందుపరిచారు. నీతి ఆయోగ్ వ్యవసాయం--సాంకేతిక విజ్ఞాన విభాగం ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్, కన్సల్టెంట్ పరెమల్ బనఫర్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం దీన్ని రూపొందించింది. రైతులు, విస్తరణ సిబ్బంది, విధాన నిర్ణేతలకు సుస్థిర వ్యవసాయ విస్తరణ దిశా నిర్దేశం చేయటానికి ఈ శిక్షణా మాన్యువల్, ఉత్తమ ప్రకృతి సేద్య పద్ధతులకు అక్షర రూపం ఇచ్చినట్లు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ పేర్కొన్నారు. డాక్టర్ నీలం పటేల్ ఇలా అన్నారు: 'దేశవ్యాప్తంగా రైతులు అనుసరిస్తున్న ప్రకృతి సేద్య పద్ధతులు, ఆవిష్కరణలు, సంప్రదాయ విజ్ఞానంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రకృతి సేద్య అనుభవాల ఆధారంగా ఈ శిక్షణా మాన్యువల్‌ను రూపొందించాం. దేశంలో సుస్థిర వ్యవసాయాన్ని విస్తరింపజేయటంలో ఇదొక కీలక ముందడుగు'. ప్రకృతి వ్యవసాయ వారసత్వాన్ని సుసంపన్నం చేసిన సుభాష్ పాలేకర్ (మహారాష్ట్ర), ఎల్. నారాయణరెడ్డి (కర్ణాటక), శ్రీపాద దబోల్కర్, జి. నమ్మాళ్వార్ (తమిళనాడు), దీపక్ సచ్‌దే (మధ్యప్రదేశ్), భాస్కర్ సావే (గుజరాత్)ల సేవలను ఇందులో ప్రస్తుతించారు. దేశవ్యాప్తంగా ప్రకృతి సేద్య పథకాలు అమలవుతున్నాయని, 9.4 లక్షల హెక్టార్లలో సుమారు 10 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ఇందులో పేర్కొన్నారు.

## అధిక దిగుబడి.. అధిక నికరాదాయం!

వరిని వరుసగా 4 ఏళ్లు ప్రకృతి వ్యవసాయం (ప్ర.వ్య.)లో పండిస్తే 2023 ఖరీఫ్‌లో ఎకరానికి 33.75 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చింది. రసాయన వ్యవసాయం (ర.వ్య.)లో 31.5 క్వింటాళ్లు వచ్చింది. ఈ రెండు ధాన్యాలను క్వింటా రూ.2,040కే విక్రయించారు. ప్ర.వ్య.లో నికరాదాయం రూ.48 వేలు రాగా, రూపాయి ఖర్చుకు 2.3 రూపాయల ఆదాయం ముచ్చింది. ర.వ్య.లో నికరాదాయం రూ.35,140 రాగా, రూపాయి ఖర్చుకు 1.2 రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. ప్రధాన పంటలన్నింటిలో సాగు ఖర్చును కనీసం 5--10% తగ్గిస్తుంది. మరికొన్ని పంటల్లో, కొన్ని రాష్ట్రాల్లో 20--55% వరకు తగ్గింది.
- ప్రకృతి వ్యవసాయం రైతులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేలల్లో సేంద్రియ కర్బనం 1947లో 2.5% ఉండేది. ఇప్పటికి 0.4%కి తగ్గింది. ప్రకృతి వ్యవసాయం దీన్ని 45% వరకు పెంచుతుంది.
- నీరు, విద్యుత్‌లో 50--60% ఆదా అవుతుంది.
- కర్బన ఉద్గారాలను 55--85% తగ్గిస్తుంది.
- పశువులను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచటం రైతులకు లాభదాయకంగా ఉంటుంది. పంటల వైవిధ్యం, అంతరపంటలు, బహుళ అంచెల పంటలతో వ్యవసాయాదాయ భద్రత, పోషకాహార భద్రత పెరుగు తాయి. రసాయనిక సేద్యం ఏకపంట సాగుతో పోలిస్తే 20--40% అధిక నికర ఆదాయం వస్తుంది.

## జీవామృతం.. 48 గంటలు పులిస్తే చాలు!

జీవామృతం కోసం పేడ, మూత్రం, పప్పుల పిండి, బెల్లం, మట్టిని డ్రమ్ము నీటిలో కలిపిన తర్వాత 2--3 రోజులు పులియబెట్టి పంటలకు వాడుకోడానికి సిద్ధమైనట్లే. కలిపిన 48 గంటల్లో బ్యాక్టీరియా పూర్తిస్థాయిలో వృద్ధి చెందుతుంది. సిద్ధమైన జీవామృతాన్ని వేసవిలో 7 రోజుల వరకు, శీతాకాలంలో 8--10 రోజుల్లో వాడుకోవచ్చని నీతి ఆయోగ్ ప్రకృతి వ్యవసాయ శిక్షణ మాన్యువల్ చెబుతోంది.

## ప్రకృతి సేద్యానికి మార్గదర్శకం

రసాయనిక వ్యవసాయానికి ఒక సుస్థిరమైన ప్రత్యామ్నాయం ప్రకృతి వ్యవసాయం. ఇటు సంప్రదాయ విజ్ఞానాన్ని అటు ఆధునిక పర్యావరణ విజ్ఞానాన్ని ఇముడ్చుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రూపొందాయి. ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంలో ఎదురవుతున్న సవాళ్లకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు దీటైన సమాధానాలు ఇవ్వగలవు. తక్కువ వనరులతో, తక్కువ ఖర్చుతోనే వ్యవసాయానికి సుస్థిరత చేకూర్చటం సాధ్యమని ఈ పద్ధతులు చాటి చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా రైతులకు, విస్తరణ సిబ్బందికి ప్రకృతి సేద్య పద్ధతులపై శిక్షణ ఇవ్వటానికి ఈ మాన్యువల్ మార్గదర్శకంగా నిలుస్తుంది.

# వేసవిలో శరీరానికి చల్లదనాన్ని, పోషకాలను అందించే అద్భుతమైన పానీయం ఇది.. ఎలా తయారు చేయాలంటే..?



వేసవి కాలం ప్రారంభమయ్యాక చల్లని పానీయాలు రోజువారీ జీవితంలో భాగమవుతాయి. మార్కెట్‌లో రెడీమేడ్ డ్రింక్స్, మిక్స్‌లు సులభంగా లభిస్తున్నప్పటికీ, సంప్రదాయ భారతీయ పానీయాలకు ప్రత్యేక స్థానం ఇప్పటికీ ఉంది. అలాంటి ప్రసిద్ధ పానీయాల్లో తండాయి ఒకటి. ఇది రుచితోపాటు శరీరాన్ని చల్లబరచే గుణాల వల్ల ప్రత్యేకంగా గుర్తింపు పొందింది. సాధారణంగా హోలీ పండుగ సమయంలో ఎక్కువగా తయారుచేసే తండాయి, వేసవి మొత్తం తాగడానికి అనువైన పానీయం. పాలు, డ్రై ఫ్రూట్స్, సుగంధ ద్రవ్యాలు, గులాబీ రేకులు, కుంకుమపువ్వు కలిపి తయారు చేసే ఈ పానీయం శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, తాగిన వెంటనే తాజాగా అనిపించేలా చేస్తుంది. ఇంట్లో తండాయి మసాలా తయారు చేసుకోవడం వల్ల మనకు కావలసిన రుచులు, తీపి స్థాయి అన్నీ మనమే నియంత్రించుకోవచ్చు.

## ఇలా చేయాలి..

ఇంట్లో తండాయి మసాలా తయారీ చాలా సులభం. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్‌తో పాటు సోంపు, గసగసాలు, యాలకులు, మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలు ప్రధానంగా ఉపయోగిస్తారు. వీటితోపాటు గులాబీ రేకులు, కుంకుమపువ్వు కూడా ప్రత్యేక సువాసనను ఇస్తాయి. తయారీ విధానంలో మొదట అన్ని డ్రై ఫ్రూట్స్, గింజలను శుభ్రంగా కడిగి పూర్తిగా ఆరబెట్టాలి. తేమ లేకుండా ఉండేలా చూసుకోవాలి. తరువాత యాలకులు, మిరియాలు, సోంపు, గసగసాలు మొదటగా మెత్తగా పొడి చేయాలి. తరువాత బాదం, జీడిపప్పు, పిస్తా, మెలన్ గింజలను వేసి కొద్దిగా దట్టంగా ఉండేలా గ్రైండ్ చేయాలి. ఆ తరువాత గులాబీ రేకులు, కుంకుమపువ్వు వేసి మరోసారి మిక్స్ చేయాలి. ఈ మిశ్రమం సువాసనతో కూడిన మసాలాగా తయారవుతుంది. పూర్తిగా చల్లారిన తరువాత గాలి చొరబడని సీసాలో నిల్వచేస్తే ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంటుంది.

## చల్లని పాలలో కలిపి..

ఈ మసాలాతో తండాయి తయారు చేయడం కూడా చాలా ఈజీ. చల్లని పాలలో ఒకటి లేదా రెండు టీస్పూన్లు మసాలా కలిపి, అవసరమైతే చక్కెర వేసి బాగా కలిపి సర్వ్ చేస్తే చాలు. ఇది శరీరాన్ని లోపల నుంచి చల్లబరచడంలో సహాయపడుతుంది. ఇంట్లో తయారు చేసిన తండాయి మసాలా సహజమైన రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అయితే ఇది తీపి ఎక్కువగా ఉండే పానీయం కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## యోగి పాలనలో పరాకాష్టకు మహిళలపై అత్యాచారాలు



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ లో యోగి ప్రభుత్వ పాలనలో మహిళలపై అత్యాచారాలు పరాకాష్టకు చేరాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, లోక్ సభ ఎంపి ప్రియాంక గాంధీ శనివారం పేర్కొన్నారు. ఒక మహిళపై అత్యాచారం జరిగిన ప్రతిసారి బాధితురాలి కుటుంబాన్ని మరింత వేధించడం లిఖించని చట్టంగా మారిందని మండిపడ్డారు. ఘాజీపూర్ లో ఒక బాలిక హత్య, ఆందోళనలకు, నిరసనలకు దారితీసిన ఘటనపై ప్రియాంక గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘాజీపూర్ లో బాలిక హత్య కేసులో , మొదట కేసు నమోదు చేసేందుకు విముఖత చూపడం, ఆ తర్వాత బాధితురాలి కుటుంబానికి బెదిరింపులు, అధికార హోదాలో ఉన్న వ్యక్తులు గందరగోళం సృష్టించడం వంటి రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో మహిళపై అత్యాచారం జరిగినప్పుడల్లా, బాధితురాలిని మరింత వేధించడం అనేది లిఖించని చట్టంగా మారిందని అన్నారు. మహిళల గురించి ప్రధాని మోడీ ఇచ్చే వాగ్దానాలు కేవలం బూటకమని అన్నారు. ఉన్నావో, హత్రాస్, ప్రయాగ్ రాజ్, ఘాజీపూర్ ఎక్కడైతే మహిళలపై అన్యాయం జరిగిందో, అక్కడ బిజెపి తనకున్న పూర్తి అధికారంతో బాధితురాలికి వ్యతిరేకంగా, అణచివేసే వారి పక్షాన నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఈ అన్యాయాన్ని చూస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో అణగారిన, వెనుకబడిన వర్గాలపై అక్రమాలు అనేక రెట్లు పెరిగాయని యుపి కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ పేర్కొన్నారు. అధికారుల మద్దతుతోనే ఘాజీపూర్ లో రాజకీయ కార్యకర్తల బృందంపై దాడి జరిగిందని, తమ హక్కులను డిమాండ్ చేసే గొంతుకలను అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం గూండాలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. గతవారం ఘాజీపూర్ లోని కటారియాలో విశ్వకర్మ సామాజిక వర్గానికి చెందిన 16ఏళ్ల బాలిక హత్యకు గురైన సంగతి తెలిసిందే.

## జపాన్ లో కార్చిచ్చు



న్యూఢిల్లీ : ఉత్తర జపాన్ లోని ఒక పట్టణంలో నివాస ప్రాంతాల సమీపంలో అడవుల్లో కార్చిచ్చు రగులుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో రెండు అగ్నిప్రమాదాలు జరగడం వల్ల నివాసితులు త్రీవ ఇబ్బందులు పడ్డారని అధికారులు శుక్రవారం వెల్లడించారు. దాదాపు మూడు వేల మందిని ఆ ప్రదేశం నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. బుధవారం మధ్యాహ్నం ఇవాటే ప్రిఫెక్చర్‌లోని ఒక పర్వత ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత సుమారు రెండు గంటల తర్వాత దాదాపు 10 కిలోమీటర్ల (6.2 మైళ్ల) దూరంలో ఉన్న ఒట్సుచి పట్టణం సమీపంలో మరో అగ్నిప్రమాదం సంభవించింది. అయితే అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు అర్పేందుకు ప్రయత్నిస్తున్నటికీ శ్రుకవారం రోజుకి కూడా ఇంకా అదుపులోకి రాలేదని ప్రభుత్వ ప్రసార సంస్థ ఎన్ హెచ్ కె తెలిపింది. కాగా, ఈ అగ్నిప్రమాదాల వల్ల సుమారు 2,905 ఎకరాలకు పైగా ఉన్న వన్యజాతి నాశనమైంది. 1,541 కుటుంబాలు, 3,233 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరందరిని అగ్నిమాపక సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఒక గృహంతోపాటు, ఏడు భవనాలకు మంటలు అలుముకున్నాయి. 2025 తర్వాత ఇదే అతిపెద్ద అగ్నిప్రమాదమని అధికారులు వెల్లడించారు. 2025లో ఒఫునాటోలో జరిగిన అగ్నిప్రమాదానికి సుమారు 3,370 హెక్టార్లలోని వృక్ష సంపద ఆహుతైంది.

## స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారడం సరైన పని కాదు : అన్నాహజారే



అహిల్యా నగర్ (మహారాష్ట్ర) : ఆప్ ఎంపి రాఘవ్ చద్దాతోపాటు అశోక్ మిట్టల్ తో సహా ఏడుగురు ఎంపీలు బిజెపిలోకి మారారు. ఈ పరిణామం ఆప్ కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆప్ ఎంపీలు బిజెపిలోకి మారడం పట్ల సామాజిక కార్యకర్త , ఆ పార్టీ ప్రధాన స్రూతధారి, సైద్ధాంతిక మార్గదర్శకుడు హజారే ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు మారడం సరైన పని కాదని ఆయన అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఒక పార్టీని వీడి మరొక పార్టీలో చేరడం సరైంది కాదు. మన స్వార్థ అవసరాల కోసం రాజకీయ పార్టీలను మార్చడం సరైన పని కాదు. ఈ విషయం మన రాజ్యాంగంలో పేర్కొనబడలేదు. మన రాజ్యాంగం సర్వోన్నతమైనది. మన దేశం రాజ్యాంగం ఆధారంగానే నడుస్తుంది- అని ఆయన అన్నారు. కాగా, 2011లో హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపట్టారు. ఈ ఉద్యమం ద్వారానే అవినీతిని అంతమొందించడానికే ఆప్ పార్టీ ఏర్పడింది. అప్పుడే అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.ం

## రెండు దశాబ్దాల తర్వాత గాజాలో ఎన్నికలు



గాజా : 2023 అక్టోబర్ 7న ప్రారంభమైన గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడుల వల్ల వేలాది మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. అంతకుముందు నుంచే ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్థానిక ఎన్నికల్లో తాజాగా గాజాను కూడా చేర్చడం జరిగింది. 2023 అక్టోబర్ తర్వాత గాజాలో జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవే. ఈ నేపథ్యంలో శనివారం వెస్ట్ బ్యాంక్, సెంట్రల్ గాజాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పాలస్తీనియన్లు శనివారం ఓటేశారు. ఈ ఎన్నికల్లో పాలస్తీనియన్లు తొలిసారి తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్లో సుమారుగా 1.5 మిలియన్ల మంది, గాజాని దేర్ ఎల్--బలా ప్రాంతంలో 70,000 మంది ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారని రామల్లా కేంద్రంగా సెంట్రల్ ఎన్నికల కమిషన్ పేర్కొంది.

# వడదెబ్బకు పొగ పెడదామా?

వేసవి ఠారెత్తిస్తోంది. ఏప్రిల్‌లోనే ఎండలు మండిపోతున్నాయి. హీట్ వేవ్ వార్నింగులు, జాగ్రత్తలు పాటించాలంటూ సూచనలు కోకొల్లలుగా వచ్చేస్తున్నాయ్. ఇప్పుడే ఇలా ఉంటే మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందో అంటూ చర్చోపచర్చలు కూడా సాగిపోతున్నాయ్. ఈ నేపథ్యంలో ఈ వడగాలులు మన శరీరంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి? వాటిని ఎలా ఎదుర్కోవాలో ఓ లుక్కేద్దాం రండి.

### వడగాలులు అంటే..?

సింపుల్‌గా చెప్పాలంటే వేడి గాలులు. వాతావరణం ఎగువన (9,800--24,900 అడుగులు) ఉన్న అధిక పీడన ప్రాంతం బలపడి.. కొన్ని రోజుల నుంచి కొన్ని వారాల వరకు ఒక ప్రాంతంపై నిలిచి ఉన్నప్పుడు వడగాలులు ఏర్పడతాయి. 1950లలో నుంచి భూమిపై దాదాపు ప్రతి ప్రాంతంలోనూ వేడిగాలులు అంతకంతకూ పెరుగుతున్నాయ్. వాతావరణ మార్పుల వల్ల 2024 నుంచి ఇవి మరింత తీవ్రతరం అయ్యాయి. అనేక ప్రాంతాలు 45 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలను చవిచూస్తున్నాయ్.

### మనపై ఎలాంటి ప్రభావం?

ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ మానవ శరీరం ఒత్తిడికి గురవుతుంది. సాధారణంగా మన శరీరం 37 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద చక్కగా పనిచేస్తుంది. ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల సెల్సియస్ దాటిన తర్వాత శ్వాస వేగవంతమవుతుంది. హృదయ స్పందన రేటు పెరుగుతుంది. 40 డిగ్రీల సెల్సియస్ వద్ద శరీరం చల్లగా ఉండటానికి చాలా కష్టపడుతుంది. దీనివల్ల శక్తి వినియోగం దాదాపు 35% పెరుగుతుంది. శరీర అంతర్గత ఉష్ణోగ్రత కొంతసేపు స్థిరంగా ఉన్నప్పటికీ, ఎక్కువసేపు ఈ వేడికి గురికావడం ప్రమాదకరం. 42 డిగ్రీల సెల్సియస్ దాటిన ఉష్ణోగ్రతలు తీవ్రమైన హానిని కలిగిస్తాయి. అందువల్ల మన శరీర ఉష్ణోగ్రతను 37 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద స్థిరంగా ఉంచడానికి మన మెదడులో ఉండే హైపోథాలమస్ అనే భాగం పనిచేస్తుంటుంది. అయితే, బయట మరీ వేడి వాతావరణం ఉంటే మన శరీరం ఆ వేడిని నిరంతరాయంగా గ్రహిస్తుండటం వల్ల చల్లబరచడం కష్టమవుతుంది. మన శరీరంపై ఏర్పడిన చెమట ఆవిరయ్యే పరిస్థితిపై ఇది ఆధారపడి ఉంటుంది. పొడి వాతావరణంలో చెమట త్వరగా ఆవిరై మన శరీరంలోని అధిక వేడిని వెంటనే తొలగిస్తుంది. అదే తేమతో కూడిన రోజులలో తేమ గాలిలో నిండి ఉండటం వల్ల చెమట ఆవిరి కావడం నెమ్మదిస్తుంది. దీంతో శరీరం వేగంగా వేడెక్కడానికి, వడదెబ్బకు గురికావడానికి కారణమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం తన అంతర్గత వేడిని నియంత్రించుకోవడానికి అధికంగా కష్టపడాల్సి వస్తుంది. అప్పుడు గుండె, మూత్రపిండాలు అధిక ఒత్తిడికి లోనవుతాయి.




### మెదడుకూ ముప్పే..

అధిక వేడి శరీరంపైనే కాకుండా నాడీ సంబంధిత ముప్పుగానూ పరిణమిస్తోంది. మెదడుపై ఇది చూపించే ప్రభావం.. మైగ్రేన్లు, మూర్ఛల నుంచి మానసిక రుగ్మతలు, పక్షవాతం రావడం వరకు కారణమవుతోంది. మనం ఆలోచిస్తున్నప్పుడు, ఏదైనా పని చేస్తున్నప్పుడు, దేనికైనా ప్రతిస్పందించినప్పుడు మెదడు కొంచెం వేడిని విడుదల చేస్తుంది. అప్పుడు శరీరం దానిని చల్లబరుస్తుంటుంది. ఇది నిరంతరం జరుగుతూ ఉంటుంది. ఎప్పుడైనా ఈ ప్రక్రియ ఫెయిలైతే మొత్తం శరీర వ్యవస్థ అదుపు తప్పుతుంది. వేడి వాతావరణం మనం నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. అంతేకాకుండా మధుమేహం లేదా మూత్రపిండాల వ్యాధి వంటి సమస్యలు ఉన్నవారిలో అధిక వేడి సమయంలో వడదెబ్బ, కండరాల నొప్పుల నుంచి తీవ్రమైన డీహైడ్రేషన్, వడదెబ్బ వరకు సంభవించవచ్చు, వడదెబ్బ వల్ల అధిక చెమట, నీరసం, వికారం, కండరాల నొప్పులు కలుగవచ్చు. శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటి.. తీవ్రమైన వడదెబ్బగా మారితే.. అది గందరగోళం, మూర్ఛలు, అవయవ వైఫల్యానికి కూడా దారితీయవచ్చు. అధిక చెమట పట్టడం వల్ల నిర్జలీకరణం (డీహైడ్రేషన్), అవసరమైన లవణాల నష్టం కూడా జరగవచ్చు, దీనివల్ల తల తిరగడం, స్పృహ కోల్పోయే ప్రమాదం పెరుగుతుంది. అత్యధిక వేడి జీర్ణవ్యవస్థ పనితీరును కూడా నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు.. శరీరం ప్రధాన ప్రాధాన్యం చల్లగా ఉండటమే. ఇందుకోసం చెమట ద్వారా వేడిని విడుదల చేయడానికి శరీరం చర్మానికి ఎక్కువ రక్తాన్ని పంపుతుంది. ఈ మార్పు వల్ల జీర్ణవ్యవస్థకు రక్త ప్రసరణ తగ్గి, జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఫలితంగా కడుపులో భారంగా అనిపించడం, ఆకలి తగ్గడం, యాసిడ్ రిఫ్లక్స్ లేదా సాధారణ అజీర్ణం వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు. శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల ఇది మరింత తీవ్రమవుతుంది. శరీరంలో తగినంత ద్రవాలు లేనప్పుడు, జీర్ణక్రియ మరింత మందగిస్తుంది, దీనివల్ల మలబద్ధకం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఈ లక్షణాలు ముఖ్యంగా వృద్ధులలో, వేడి వాతావరణంలో తగినంత నీరు తాగని వారిలో సర్వసాధారణంగా కనిపిస్తాయి.

### ముప్పు తప్పాలంటే ఏం చేయాలి?

సాధ్యమైనంత వరకు ఇంటి లోపలే ఉండాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 12--3 గంటల మధ్యలో బయటకు వెళ్లొద్దు. దాహం లేకున్నా ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండాలి. తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలి. ఎండలో కష్టసాధ్యమైన పనులు చేయకూడదు. ఓఆర్ఎస్, లస్సీ, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. అధిక ప్రొటీన్ ఉన్న, నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదు. పిల్లలు, జంతువులను పార్క్ చేసి ఉన్న వాహనాల్లో వదిలిపెట్టకూడదు. ఆల్కహాల్, టీ, కాఫీ వంటివి తాగకూడదు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లాలి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి తడి గుడ్డతో తుడవాలి లేదా మామూలు నీళ్లను తలపై చల్లాలి. ఓఆర్ఎస్, నిమ్మకాయ నీళ్లు లేదా గంజి వంటి రీహైడ్రేట్ పానీయాలు అందించాలి. వెంటనే వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి తరలించాలి.

# ఇలాంటి ఓ అంతర్యుద్ధం జరుగుతోందని తెలుసా?

మనుషుల చరిత్రలో యుద్ధాలు, అంతర్యుద్ధాలు తరచుగా కనిపిస్తాయి. రాజ్యాల కోసం, మతాల కోసం, జాతుల కోసం జరిగిన ఈ పోరాటాలు సమాజాలను శాశ్వతంగా మార్చేశాయి. కానీ మనం ఇప్పుడు చెప్పుకోబోయేది కాస్త ఆశ్చర్యకరమైన విషయమే. ఇలాంటి అంతర్యుద్ధాలు జరుగుతాయని.. వాటి ఫలితంగా 11 ఏళ్లుగా నిత్యం కారడవిలో రక్తపాతం జరుగుతోందని మీకు తెలుసా?.. ఉగాండాలోని కిబాలే నేషనల్ పార్క్.. ప్రపంచంలోనే అతిపెద్ద చింపాంజీ సమూహంగా పేరుగాంచిన న్గోగో కమ్యూనిటీకి కేరాఫ్. సాధారణంగా చింపాంజీలు 50 లోపే ఒక సమూహంగా ఉంటాయి. కానీ, న్గోగో జాతివి మాత్రం 200లకు పైనే కలిసి ఉండేవి. ఇది పరిశోధకులను ఎంతో ఆశ్చర్యపరిచేది. ఒకప్పుడు కలిసే ఉంటూ.. కలిసే వేటాడుతూ.. కాలం వెల్లదీస్తుంటాయివి. అలాంటిది ఓరోజు అనూహ్యమైన పరిస్థితి చోటు చేసుకుంది. ఉన్నట్లుండి.. ఆ చింపాంజీ గ్రూప్ రెండుగా విడిపోయింది. ఒకదానితో మరొకటి విచిత్రంగా ప్రవర్తించడం మొదలుపెట్టాయి. నెమ్మదిగా అది ఘర్షణలకు దారి తీసింది. మనుషుల్లాగే.. అవి గ్యాంగ్ వార్‌లు చేస్తుండడం, పక్కా ప్లానులతో ప్రత్యర్థులు దాడులు చేయడం ఆశ్చర్యం కలిగించాయి. చివరకు వాటిలో అవి కొట్టుకుని చంపుకునే దాకా వెళ్లింది పరిస్థితి. అలా.. 2015 నుంచి ఇప్పటిదాకా ఏడు పెద్ద చింపాజీలు, మరో 17 పిల్ల చింపాంజీలు మరణించాయి. మరో 14 చింపాంజీలు జాడ లేకుండా పోయాయి. ప్రస్తుతం వెస్టర్న్ గ్రూప్, సెంట్రల్ గ్రూప్‌ల మధ్య అంతర్యుద్ధంతో నిత్యం కిబాలేలో రక్తం చిందుతోంది. ప్రఖ్యాత పరిశోధకుడు ఆరన్ సాండెల్ ఈ సంఘటనను "చింపాంజీల సివిల్ వార్"గా అభివర్ణించారు. 2014లో ఆ కమ్యూనిటీని అదుపు చేసిన కొన్ని చింపాజీలు వ్యాధులతో చనిపోవడం.. కొత్త 'ఆల్ఫా మేల్' రావడం వల్ల సంబంధాలు బలహీనపడ్డాయని చెబుతున్నారాయన. ఆయన మాటల్లో.. ఇది



మనుషుల మధ్య మతం, జాతి కోసం జరుగుతున్న యుద్ధంలా కాదు. సంబంధాలు, ఆధిపత్యం, సామాజిక బంధాలు బలహీనపడటం వల్లే చింపాంజీల మధ్య విభజన జరిగింది అని అభిప్రాయపడ్డారు. ఈ సంఘటనను 70వ దశకంలో జేన్ గూడాల్ గోంబే నేషనల్ పార్క్(టాంజానియాలోని అతి చిన్న నేషనల్ పార్క్)లో జరిగిన "ఫోర్ ఇయర్ వార్"తో పోలుస్తున్నారు. అప్పట్లో కూడా ఒకే సమూహంలో పెరిగిన చింపాంజీలు.. కహామా, కసకెలా కమ్యూనిటీలుగా విడిపోయి చంపుకున్నాయి. అయితేనీ వైరంతో తక్కువ కాలంలోనే ఆ జాతి మొత్తం తుడిచిపెట్టుకుని పోయింది. న్గోగో చింపాంజీల యుద్ధం ఎలా ముగుస్తుందో పరిశోధకులకు అంతుచిక్కడం లేదు. ఇక్కడ మూడు అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఒకటి.. సెంట్రల్ గ్రూప్ తమను తాము బలపరుచుకుని రక్షించుకోవడం. రెండోది.. వెస్టర్న్ గ్రూప్ పూర్తిగా ఆధిపత్యం సాధించి సెంట్రల్ గ్రూప్‌ను అంతమొందించడం. మూడోది.. రెండు గ్రూపులు మళ్లీ కలిసిపోవడం. అయితే చివరిది చాలా అరుదుగా జరిగే అవకాశం అని పరిశోధకులు చెబుతున్నారు.

# 'డిజిటల్' కేసులో పరిహారం!

జేబులు కొట్టడం, దారి దోపిడీలు చేయడం, దొంగతనాలకు పాల్పడటం, నమ్మించి మోసగించటం... ఇవన్నీ పాతకాలపు నాటు పద్ధతులు. 2016లో పెద్దనోట్ల రద్దుతర్వాత దేశంలో ఆన్‌లైన్ చెల్లింపులు మొదలై వీటన్నిటినీ మరపించేలా కొత్త కొత్తదోపిడీ విధానాలు రంగప్రవేశం చేస్తున్నాయి. అందులో తాజాగా వచ్చిచేరిన 'డిజిటల్ అరెస్టు' వీటన్నిటినీ తలదన్నింది. ఈ మార్గాల్లో పౌరులు కోల్పోతున్న సొమ్ము వందల్లోంచి వేలల్లోకి... అక్కడి నుంచి లక్షలు దాటి ఇప్పుడు కోట్లాది రూపాయలకుచేరటంతో మన వ్యవస్థల్లో చలనం వచ్చినట్టుంది. అందుకే కావొచ్చు... ఇటీవల రిజర్వ్ బ్యాంకు స్వతంత్ర ప్రతినిధి (ఆంబుడ్స్‌మన్) ఈ తరహాలో రూ. 22.93 కోట్లు పోగొట్టుకున్న నరేష్‌చంద్ర అనే బాధితుడికి కోటీ 31 లక్షల పరిహారం చెల్లించాలని అయిదు బ్యాంకుల్ని ఆదేశించింది. ఆన్‌లైన్ లావాదేవీల్లో లక్షలాది రూపాయలు నష్టపోతున్న బాధితులు తమ మూర్ఖత్వాన్నీ, తెలివితక్కువతనాన్నీ తిట్టుకుని రోదిస్తు న్నారు. 'డిజిటల్ అరెస్టు'లో రూ. 8 కోట్లు కోల్పోయిన ఉదంతంలో పంజాబ్ మాజీ ఐజీ అమర్‌సింగ్ చాహల్ ఆత్మహత్యాయత్నం చేశారు. ఫిర్యాదులిచ్చినా తిరిగి రాబట్టుకునే సొమ్ము అంతంతమాత్రంగానే ఉంటున్నది. సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేయ టానికి వెళ్తే 'ఆ మాత్రం తెలియదా?' అంటూ ఎదురయ్యే చీవాట్లను భరించటంఅదనపు కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో ఆంబుడ్స్‌మన్ నిర్ణయం బాధితులకు ఉపశమనంకలిగిస్తుంది. ఈ మోసాలు పౌరులకు పెద్ద తలనొప్పిగా మారాయి. సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీయే 'మన్ కీ బాత్'లో 'డిజిటల్ అరెస్టు' మోసాల గురించి ప్రస్తావించాక, మీడియాలో రిజర్వ్ బ్యాంకు తరఫున భారీ ప్రకటనలివ్వటం మొదలైనాక జనంలో ఏదోమేరకు చైతన్యం వచ్చిన సంగతి వాస్తవమే. అయితే ఇంకా మోసపోయేవారిసంఖ్య తగ్గటం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ మోసాల కారణంగా జనం రూ. 34,771 కోట్లు కోల్పోయారని రిజర్వ్ బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో కేవలం 'డిజిటల్ అరెస్టు'ల వాటాయే రూ. 1,900 కోట్లు ఉంది. 2022లో 10.29లక్షలున్న కేసులు 2024 నాటికి 22.68 లక్షలకు చేరాయి. గత మూడేళ్లలో జనం నుంచి మాయగాళ్లు కొట్టేసిన సొమ్ము 1.25




లక్షల కోట్లు! సిబ్బంది కొరత మాటెలావున్నా, పోలీసు విభాగాల్లో సైబర్ నేరాల దర్యాప్తు, ఆచూకీ రాబట్టడం వగైరాల్లో చాలామందికి పకడ్బందీ శిక్షణ లేదు. ఈ మాదిరి నేరాలకు పాల్పడేవారు వేరే రాష్ట్రాలకూ, వేరే దేశాలకూచెందినవారు కావటం, దర్యాప్తు చేయటానికి పెద్ద ఆటంకంగా మారింది. నియంత్రణ వ్యవస్థలు ఈ మోసాలను అరికట్టడానికి కొత్త ఉపకరణాలు కనుక్కొనే లోగానే నేరగాళ్లు ఏఐతో, ఇతరేతర మార్గాల్లో జనాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. 2000 సంవత్సరంలో వచ్చిన ఐటీ చట్టం, 2023 నాటి డేటా పరిరక్షణ చట్టం వంటివి మధ్యస్తంగా ఉండే సంస్థలపై బాధ్యత మోపాయి. కానీ ఆచరణలో పెద్దగా ప్రయోజనం లేదు. ఆంబుడ్స్‌మన్ నిర్ణయం ఈ నేరాలను అరికట్టడంలో ముందడుగు. అసలు ఖాతాదార్లకు తెలియకుండా దొంగసొమ్ము రాకపోకలకు నేరగాళ్లు వాడుకునే 'మ్యూల్ అకౌంట్‌ల' పనిబట్టేందుకు ఇటీవల ప్రయత్నాలు మొదలయ్యాయి. బ్యాంకుల నిష్క్రియాపరత్వం కావొచ్చు... సిబ్బంది కుమ్మక్కుకావటం వల్ల కావొచ్చు ఇవిఇన్నాళ్లూ నిర్నిరోధంగా సాగిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లో నేరగాళ్లకు సహకరించేబ్యాంకు సిబ్బందిని పోలీసులు ఈమధ్యే అరెస్టు చేశారు. ఈ మార్గంలోనే ఆంబుడ్స్‌మన్ సైతం ఖాతాదారు వివరాలు సేకరించటానికి, ద్రవ్య అక్రమ చలామణిని అరికట్టడానికి ఉన్న నిబంధనల్ని పాటించటంలో అలసత్వం ప్రదర్శించినందుకు నరేష్‌చంద్ర కేసులో పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అయితే దీంతో ఆయన సంతృప్తిపడదల్చుకోలేదు. రిజర్వ్‌బ్యాంకు మార్గదర్శకాలు పాటించని ఆ బ్యాంకులనుంచి తాను కోల్పోయిన మొత్తం రూ. 22.93 కోట్లు ఇవ్వటంతోపాటు నష్టపరిహారం, వడ్డీ, క్యాపిటల్ గెయిన్స్ పన్నుకయ్యే ఖర్చుతో సహా వెనక్కి ఇప్పించాలని నరేష్‌చంద్ర పోరాడతానంటున్నారు. ఆన్‌లైన్ మోసాల్లో బాధితులుగా మారుతున్నవారు పోలీసు కేసులు పెట్టడంతోపాటు, బ్యాంకుల అలసత్వం ఉన్నపక్షంలో వాటిపై కూడా న్యాయపోరాటం చేయటానికినరేష్‌చంద్ర కేసు స్ఫూర్తిగా నిలుస్తుందనటంలో సందేహం లేదు.

# రెడ్ డ్రెస్ లో మానస అందాలు..





సోషల్ మీడియాను ఈ మధ్య సెలబ్రిటీలు పాపులారిటీ సంపాదించుకోవడానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా తమ ట్రెండీ ఫ్యాషన్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా మెప్పిస్తున్నారు. ముఖ్యంగా తమ డ్రెస్ సెన్స్ తో అమ్మాయిలకు సరికొత్త ఫ్యాషన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యకాలంలో కాలేజ్ కి వెళ్ళే అమ్మాయిలు కూడా హీరోయిన్స్ డ్రెస్సింగ్ ను ఫాలో అవుతున్నారు అంటే ఇక సెలబ్రిటీలు ఏ రేంజ్ లో యువతను ఆకట్టుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. కాలానుకనుగుణంగా చాలా అందంగా తయారవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మలు.. అటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటున్నారు. ఒకవైపు అందాలు ఆరబోస్తూ మరొకవైపు కొన్ని ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ భారీగా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్న విషయం తెలిసిందే . ఇదిలా ఉండగా ఇప్పుడు తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా ఘాటు మిర్చిలా రెడ్ డ్రెస్ లో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఆకట్టుకుంది మానస వారణాసి.అందం , అభినయంతో అభిమానులను ఆకట్టుకునే ఈ చిన్నది సింపుల్ స్టైల్ తో మనసుకు హత్తుకునేలా ఫోటోలకు ఫోజులిచ్చింది.



విషయంలోకి వెళ్తే.. సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్గా తెరకెక్కుతున్న చిత్రం కపుల్ ఫ్రెండ్లీ . ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఇటీవల మంగళవారం హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర బృందం. అందులో భాగంగానే తన అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్ తో అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. అవే ఫోటోలను ఫోటోషూట్ నిర్వహించి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇందులో సింపుల్ స్టైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు గార్జియస్ లుక్ లో కనిపించి ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. అసలు గుట్టు విప్పిన నిఖిల్ ఇకపోతే ఈ లుక్ లో ఈమెను చూసిన కొంతమంది అభిమానులు జూనియర్ అనుపమ అంటూ కామెంట్ కూడా చేస్తున్నారు. మొత్తానికైతే మానస వారణాసి పంచుకున్న ఈ లేటెస్ట్ ఫోటోషూట్ విపరీతంగా వైరల్గా మారింది. ఇకపోతే వాలెంటైన్స్ డే సందర్భంగా తన సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో.. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో మానస వారణాసి మాట్లాడుతూ.. ప్రేమపై తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చింది. మనం మన ఇంట్లో మన కుటుంబ సభ్యుల మధ్య ఎంత భద్రతగా ఫీల్ అవుతామో ..ప్రేమికుడి వద్ద అంతే భద్రతగా ఉండాలి. అదే అసలైన ప్రేమకు నిర్వచనం అంటూ చెప్పుకొచ్చింది.. మొత్తానికైతే అటు తన నటనతోనే కాదు ఇటు అద్భుతమైన అభిప్రాయాలను పంచుకుంటూ వార్తల్లో నిలుస్తోంది మానస వారణాసి. మానస వారణాసి తెలంగాణకు చెందిన మోడల్.. కోకోకోల మ్యూజిక్ హాల్ 2021 భారతదేశం తరఫున మిస్ వరల్డ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించి పదవ స్థానంలో నిలిచింది.

# ప్రొటీన్లతో అలసట మాయం!

ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు ఆఫీసులో ఒత్తిడి, అలసటతో సతమతమవుతాం. ఇలాంటి బిజీ లైఫ్‌స్టైల్‌తో ఎదురయ్యే అలసటను దూరం చేసుకొని చురుగ్గా మారాలంటే ప్రొటీన్లు నిండిన ఆహార పదార్థాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

నట్స్

ప్రొటీన్లతో నిండిన బాదంపప్పు, పిస్తా, అక్రోట్.. వంటి గింజలను ప్రతిరోజూ మితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయట. సలాడ్లు, ఉడికించిన కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

పాలు, పాల పదార్థాలు

కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాలు, పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచడానికీ తోడ్పడతాయట. ఈ క్రమంలో తక్కువ కొవ్వులుండే పాల



పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

సోయాబీన్స్

సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. అయితే ఇవి కొంతమందికి పడకపోవచ్చు. అలాంటి వారు వీటిని తీసుకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

ఇవి కూడా!

జి బఠాణీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది. జి చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి. జి మాంసాహారంలోనూ ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. అయితే వీటిలో కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలంటున్నారు నిపుణులు. జి కోడిగుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది. కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న వారు, గుండెజబ్బులు.. వంటి సమస్యలున్న వారు డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే వీటిని ఆహారంలో చేర్చుకోవాలి

# మినీ ఫ్రాక్ లో పిచ్చెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి..



ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులను అలరించడానికి నిత్యం పరితపిస్తున్న హీరోయిన్స్ ఎంతోమంది ఉన్నారు. ముఖానికి మేకప్ వేసుకుని కెమెరా ముందు దర్శనమిచ్చే ఈ అమ్మాయిలు.. తమ అందాలతో యువతను విపరీతంగా అలరిస్తున్నారు అనడంలో సందేహం లేదు. నిత్యం సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండే ఈ హీరోయిన్స్ అభిమానులను ఎప్పటికప్పుడు అలరించడానికి భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఫోటోషూట్ అంటూ ప్రత్యేకంగా కొన్ని ప్రదేశాలను కూడా ఎంపిక చేసుకొని తమ అందాలతో ఆడియన్స్ హృదయాలను దోచుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రముఖ యంగ్ బ్యూటీ సిమ్రాన్ చౌదరి కూడా తన అందాలతో ఆకట్టుకోవడానికి మరోసారి అభిమానుల ముందుకు వచ్చేసింది. అయితే ఈసారి తన ఫోటోషూట్ ను టెన్నిస్ కోర్టు నుంచి షేర్ చేసుకోవడం గమనార్హం. స్కై బ్లూ అండ్ వైట్ మినీ స్కర్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పైగా ఉల్లి పొరలాంటి వైట్ కలర్ షర్ట్ ధరించి పలు రకాల ఫోజులతో యువతను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా అమ్మడి అందానికి ముగ్ధులవుతున్నారు. విశ్వక్ సేన్ పాగల్, అథర్వ వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సిమ్రాన్ చౌదరి ఈ ఏడాది 'వనవీర' సినిమాతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించింది. 2026 జనవరి 1న విడుదలైన తెలుగు యాక్షన్ డ్రామా చిత్రంగా వచ్చిన ఈ చిత్రానికి అవినాష్ తిరువీధుల దర్శకత్వం వహించారు. నందు విజయ్ కృష్ణ తో కలిసి నటించారు. పౌరాణిక ప్రేరేపిత యాక్షన్ చిత్రమే కానీ అంచనాలు పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్దగా రాణించలేదు. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. మరోవైపు టీవీ సిరీస్ 'మిషన్ తఫాసీ' లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. అలాగే తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'ఈ నగరానికి ఏమైంది?' సీక్వెల్ లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఈ నగరానికి ఏమైంది రిపీట్ ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. కాలేజ్ ఫ్రెండ్షిప్, ఫన్, కలలు వంటి అంశాలను మిళితం చేస్తూ చాలా సహజంగా చూపించిన ఈ నగరానికి ఏమైంది అనే సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది . ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా ఈ నగరానికి ఏమైంది రిపీట్ అంటూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికైతే సిమ్రాన్ చౌదరి ఇలా ఒకవైపు వరుస సినిమాలలో హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.



# 2027:టాప్ క్రేజీ పాన్ ఇండియా మూవీస్ ఇవే!





పాన్ ఇండియా సినిమాల ప్రవాహం తరువాత ఎక్కడా చూసినా, ఏ నోట విన్నా వినిపిస్తున్న మాట సౌత్..సౌత్.. బాలీవుడ్ ప్రభావం భారీగా తగ్గడం, క్రేజీ స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్లుగా మారడంతో సౌత్‌తో పాటు నార్త్ ప్రేక్షకులు కూడా ఇప్పుడు సౌత్ సినిమాల జపం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది సౌత్ నుంచి భారీ క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాయి. వేల కోట్ల మేర బిజినెస్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో టాప్ 4 సినిమాలపై ఇప్పుడు ప్రత్యేకమైన చర్చ జరుగుతోంది. 2027లో అత్యంత హైప్‌పి సొంతం చేసుకున్న సినిమాలు రజనీ-కమల్‌ల కాంబినేషన్‌ల రానున్న భారీ మల్టీస్టారర్ ఒకటి. ఇదే తరహాలో అల్లు అర్జున్, అట్లీల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ మూవీ మరొకటి. జక్కన్న, సూపర్ స్టార్ మహేష్‌బాబుల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న -వారణాసి- మూడవది. క్రేజీ సినిమాలతో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్న సందీప్‌రెడ్డి వంగ, ప్రభాస్ కలయికలో రూపొందుతున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ -స్పిరిట్- నాలుగవది. ఈ వరుసలో రజనీ- కమల్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. దాదాపు 46 విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి చేస్తున్న భారీ మల్టీస్టారర్ మూవీగా దీన్ని చెబుతున్నారు. డార్క్ కామెడీ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ మూవీకి -జైలర్- డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ఇటీవలే దీనికి సంబంధించిన ఓ ప్రోమోని కూడా షూట్ చేసినట్టుగా తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. 80వ దశకం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా దీన్ని నెల్సన్ తెరకెక్కించబోతున్నాడు. బిజినెస్ కూడా రికార్డు స్థాయిలో జరగనున్న ఈ మూవీ 2027లో వన్ ఆఫ్ ద టాప్ టాక్డ్ మూవీగా నిలుస్తుందని తెలుస్తోంది. -పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీపిక పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని హాలీవుడ్ స్టార్ సూపర్ హీరో మూవీగా తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అత్యంత భారీ బడ్జెట్ ఫిల్మ్‌గా దీన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే రష్మిక ఇప్పటికే సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వడం, యాక్షన్ ఘట్టాల్లో పాల్గొనడంతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. హాలీవుడ్ టెక్నీషియన్‌లు ఈ మూవీకి వర్క్ చేస్తున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్‌స్టార్ మహేష్ బాబు, జక్కన్నల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ -వారణాసి-. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక విలన్ పాత్రలో నటిస్తుండగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని టైమ్ ట్రావెల్, మైథలాజికల్ డ్రామాగా రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. ప్రభాస్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -స్పిరిట్-. సందీప్‌రెడ్డి వంగ దర్శకుడు. ప్రకాష్‌రాజ్, కాంచన, వివేక్ ఓబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డ్సని తిరగరాయాలని సందీప్‌రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చి 5న పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు -రామయణ 2- కూడా వచ్చే ఏడాదే రానుంది. 2027 దీపావళికి ఈ భారీ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఫస్ట్ పార్ట్ 2026 దీపావళి సందర్భంగా నవంబర్ 8న రిలీజ్ కాబోతోంది.

# బాలయ్య, వంశీతో మూవీ.. పవన్ డైరెక్టర్ ప్లాన్ ఏంటి?



టాలీవుడ్ లో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్లకు ఎప్పుడూ స్పెషల్ క్రేజ్ ఉంటుందని చెప్పాలి. అలాంటి మరొక కాంబో ఇప్పుడు ఫిక్స్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, ప్రముఖ నిర్మాత నాగవంశీ, దర్శకుడు హరీష్ శంకర్ కాంబోలో మూవీ దాదాపు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో అధికారిక ప్రకటన కూడా రానుందని వినికిడి అయితే చాలా కాలంగా బాలయ్యతో సినిమా చేయాలన్న ప్రయత్నంలో ఉన్న హరీష్ శంకర్ కు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ దొరికిందన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి మాస్ ఎంటర్టైన్మెంట్ సినిమాలు తీయడంలో హరీష్ శంకర్ టాలెంట్ తెలిసిందే. గబ్బర్ సింగ్, మిరపకాయ్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి సినిమాలతో తన మార్క్ చూపించారు. ముఖ్యంగా స్టార్ హీరోలను మాస్ ఆడియన్స్ కు మరింత దగ్గర చేయడం ఆయన స్పెషాలిటీ. మిస్ ఇండియా కిరీటం మిస్ అయినా.. వెండితెర 'రంభ'గా ఆమె మేజిక్ తగ్గలేదు! ఇప్పుడు బాలయ్య బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పవర్ ఫుల్ స్టోరీ రెడీ చేశాడని సమాచారం. నాగవంశీ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో ఆ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందట. అయితే హరీష్ శంకర్ ప్రస్తుతం ఫామ్ లో లేరనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇటీవల రవితేజతో చేసిన మిస్టర్ బచ్చన్ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ కలిగించింది. డిజాస్టర్ గా నిలిచిన ఆ సినిమా తర్వాత హరీష్ కెరీర్ పై ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా ఇలాంటి సమయంలో హీరోలు దర్శకుల సెలెక్షన్ విషయంలో జాగ్రత్త పడుతుంటారు. ఫ్లాప్ ట్రాక్ లో ఉన్న దర్శకులకు సినిమా చేసే ఛాన్స్ ఇవ్వడంలో కొంత వరకు ఆలోచిస్తారు. కానీ బాలయ్య మాత్రం వేరు. కథ నచ్చితే దర్శకుడి గత రిజల్ట్స్ ను పెద్దగా పట్టించుకోరని తెలిసిందే.టాలెంట్ ను నమ్మి అవకాశాలు ఇవ్వడం బాలయ్య స్టైల్. ఆ కారణంతోనే ఇప్పుడు హరీష్ శంకర్ కు ఛాన్స్ దక్కినట్లు తెలుస్తోంది. మరో విషయమేమిటంటే ఇప్పుడు హరీష్ శంకర్.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మంచి హిట్ గా నిలిస్తే హరీష్ కు మళ్లీ మాస్ డైరెక్టర్ గా స్ట్రాంగ్ రీఎంట్రీ దక్కే అవకాశం ఉంది. అప్పుడు బాలయ్య ప్రాజెక్ట్ కూ మరింత బూస్ట్ వచ్చే ఛాన్స్ ఉంది. మార్కెట్, బిజినెస్ పరంగా కూడా హైప్ పెరుగుతుందనే చెప్పాలి. ఏదేమైనా బాలయ్య- హరీష్ శంకర్ కాంబో నిజమైతే మాస్ ప్రేక్షకులకు పండగే. పవర్ ఫుల్ డైలాగులు, యాక్షన్ ఎలిమెంట్స్, ఎమోషన్స్ తో పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ రూపొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.. త్వరలో సిద్దిపేటలో ఎల్వీ ప్రసాద్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్: హరీష్ రావు



సిద్దిపేట, జూలై 22(లోకల్ గైడ్): సిద్దిపేట పట్టణంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఇందులో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావు సూచించారు. బుధవారం పార్టీ శ్రేణులు, బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు దిశానిర్దేశాలు చేశారు.ఎన్యూమరేషన్ ఫారాలు ప్రతి ఓటరికి అందించి, వాటిని పూర్తిగా నింపించి తిరిగి బూత్ లెవల్ అధికారులకు అప్పగించే బాధ్యత బీఎల్ఏలదేనని చెప్పారు. ఇప్పటివరకు పట్టణంలో సుమారు 70 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ఫారం-6 ద్వారా దరఖాస్తులు చేయించాలని కోరారు. డబుల్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, చిరునామా మారిన ఓటర్ల వివరాలను బూత్ లెవల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆగస్టు 10 తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేటలో త్వరలో ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు హరీష్ రావు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా ఈ కేంద్రం ఏర్పాటు కానుందని తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని సింధు క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ప్రత్యేక మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం ద్వారా పట్టణంలోని ప్రతి వార్డులో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా మాజీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

## రాహుల్ గాంధీ పై దాడికి నిరసనగా నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన



లోకల్ గైడ్. ఖమ్మంగాంధీ చౌక్, ఖమ్మం బీజేపీ ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా,పేపర్ లీకేజీల కు నిరసనగా శాంతియుత నిరసన తెలియ చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా ౡ×జజ్నూజజ ల పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో నగరం లోని గాంధీ చౌక్ లో గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి విచ్చేసిన ముఖ్య నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల, ప్రతి పక్ష నాయకుల పట్ల బీజేపీ అవలంబించిన వైఖరిని తూర్పార పట్టారు.. నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ పరీక్షలు సరిగా నిర్వహించలేని ప్రభుత్వం, పేపర్ లీకులు చేసి అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు కారణమైన ప్రభుత్వం, వాటిని ప్రశ్నించిన గొంతులను నొక్కే ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చెయ్యాలని అన్నారు. విద్యార్థుల పట్ల ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ నీ భౌతికంగా గాయపర్చి అతి దారుణంగా ఈడ్చుకెళ్ళి అరెస్ట్ చెయ్యటం అంటే ప్రభుత్వ పతనం ప్రారంభమైనట్లేనని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఇక ఏ మాత్రం పాలించే అర్హత లేదని వెంటనే విద్యార్థులకు, ప్రతిపక్ష నాయకులకు బేషరతు గా క్షమాపణ చెప్పి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ౡవీజ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, ౡదీజ రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహ రావు,మాజీ కార్పొరేటర్ ౡ×= ఖమ్మం నియోజక వర్గ ఇంచార్జి, కమర్తపు మురళి, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏర్రం బాల గంగాధర తిలక్,, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్ ముక్తార్ భాయ్, జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్ రావు, జిల్ల సేవాదళ్ అధ్యక్షులు గౌస్ పాషా, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్,అత్బఌ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ పాషా, అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోసూరుప్రసాద్, జిల్లా కార్యదర్శి దేవత్ శంకర్ నాయక్, ఎషబోయిన శ్రీశైలం,, అధికార ప్రతినిధి బూర్లే లక్ష్మీ నారాయణ, కార్యదర్శులు పట్టాభి, దేవర వెంకన్న, గౌడవర్త్ శ్రీనివాసా రావు, గెల్లా కృష్ణ వేణి,,కోనేటి నారాయణ, బాలిని శ్రీనివాసరావు, కూరపాటి ఉదయ్ సుమన్, డోన్ వాన్ వెంకట్ రావుఅర్వపల్లి శివ, పత్తికొండ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ షేక్ జాకీర్ ,జోగిపర్తి ఉపేందర్ , తోళ్ళ కుటుంబరావు, బీమారెడ్డి రమేష్ మాజీ కార్పొరేటర్ లు మిక్కిలినేని నరేంద్ర,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్,రుద్రగాని ఉపేందర్, కొత్తపల్లి నీరజ, తోట వీరభద్రం డోన్ వాన్ రవి నాయక్, కన్నం ప్రసన్న కృష్ణ, డివిజన్ల ముఖ్య నాయకులు దేవత్ దివ్య,బొమ్మ ఉదయ్, కాంపాటి వెంకన్న దనాల రమణ, వల్లెపు ఉపేందర్ వెన్న శ్రీధర్ బాబు , వేముల వెంకట యూసఫ్,చింతల వీరభద్రం, కలిమెల శ్రీను బండి నాగేశ్వర రావు,సాదే శంకర్, తుపాకుల మధు, వట్టి కూటి వీర ప్రసాద్, డోన్ వాన్ వీరభద్రం,అజీమ్ పర్వత శ్రీనివాస రావు, శశి, పాషా నల్లపూ శ్రీనివాసరావు, సాదే చరణ్ మహేష్, పిడుగు మల్లికార్జున్,అల్లే సాయి కిరణ్, గూడెపు నాగరాజు, కూచిపూడి ముద్దు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో జాతీయ పతాక దినోత్సవం




లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జాతీయ పతాక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత, జాతీయ పతాకం పట్ల గౌరవ భావాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు భారత జాతీయ పతాకాలను చేతబూని దేశభక్తి గీతాలాపనతో పాటు జాతీయ జెండా ప్రాముఖ్యత, త్రివర్ణ పతాకంలోని మూడు రంగుల విశిష్టత, అశోక చక్రం సందేశం గురించి వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి ప్రసంగాలు, ప్రతిజ్ఞ, జాతీయ గీతాలాపన ద్వారా దేశంపై తమ ప్రేమను చాటారు. భారత జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, జాతీయ పతాకం మన ఐక్యత, సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని పాఠశాల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ--ఉపాధ్యాయులు, విద్యార్థినీ--విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, బస్వం, కౌన్సిలర్ బచ్చలి నరేష్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ పట్టణంలోని రెండో వార్డ్ నోబుల్ పార్క్ కాలనీలో సిసి రోడ్డు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కాలనీ ప్రజల ఆశయం ఈరోజుతో నెరవేరినందుకు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అందే మోహన్ స్థానిక కౌన్సిలర్ బచ్చలి నరేష్ తో పాటు వివిధ కౌన్సిలర్లు మరియు భగవాన్ దాస్, రంగంపల్లి రమేష్ గౌడ్, తిరుపతి గౌడ్, అనిల్, అంజనేయులు మల్లికార్జున్, మహేష్ గౌడ్, శ్రీనాథ్, తారసింగ్ అలాగే కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# ఢిల్లీలో నిరసన పేరుతో హింసాత్మక ఘటనలు దుర్మార్గపు చర్య

### విద్యార్థుల ముసుగులో అల్లరి మూకల దుశ్చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు

### బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల పేరుతో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలు అత్యంత హేయమైన చర్య బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది అని అయితే ఆ హక్కును అడ్డుపెట్టుకుని ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం, పోలీసులపై దాడులకు పాల్పడటం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. విద్యార్థుల ముసుగులో కొందరు అల్లరి మూకలు హింసకు పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను అవమానించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని సమస్యలపై చర్చించాల్సిన యువతను రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టి, హింసాత్మక ఘటనలకు ప్రేరేపించడం దేశ భవిష్యత్తుకు మంచిది కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయవచ్చు, నిరసనలు తెలియజేయవచ్చు. కానీ నిరసన పేరుతో హింసకు పాల్పడటం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం మాత్రం ప్రజాస్వామ్య హక్కు కాదని ఇలాంటి ఘటనలను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. దేశ రాజధానిలో శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత మార్గాల్లో తన నిరసనను వ్యక్తం చేయాలి. హింసను ప్రోత్సహించే శక్తులను ప్రజలు గుర్తించి తిరస్కరించాలన్నారు. దేశంలో శాంతి, భద్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. హింసకు తావులేని, చర్చలు మరియు రాజ్యాంగబద్ధమైన మార్గాలే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు.

## బెల్లంపల్లి రాజస్థానీ సమాజం మానవత్వం ... అనాథ మృతదేహానికి అంత్యక్రియలలో సహాయం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంగళవారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని రైలు ఢీకొని ఒక గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు, మార్వాడీ యువ మంచ్ మాజీ అధ్యక్షుడు, మసామాజిక కార్యకర్త అయిన ఓం ప్రకాష్ మారూ కు జీఆర్పీ పోలీసు అధికారి ఫోన్ చేసి సమాచారం తెలియజేశారు.ఆయన వెంటనే జరిగిన సంఘటన గురించి రాజస్థానీ సమాజ సభ్యులకు తెలియజేసి,ఆలస్యం చేయకుండా సమాజ సభ్యులు ఆ గుర్తుతెలియని వ్యక్తి అంత్యక్రియల కోసం 5వేల రూపాయలు విరాళంగా అందించారు.గతంలోను ఓం ప్రకాష్ మారూ పలు అనాథ శవాల అంత్యక్రియలలో స్వయంగా పాల్గొని గుర్తు తెలియని వ్యక్తుల అంత్యక్రియలు నిర్వహించారు.గుర్తు తెలియని వ్యక్తి అంత్యక్రియలు నిర్వహించినందుకు ఆయనను పలువురు అభినందించారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ ధర్నా

### ధర్నా లో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఢిల్లీలో 'నీట్' పరీక్షల వివాదం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్, అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ ) పిలుపు మేరకు నేడు హైదరాబాద్‌లో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఢిల్లీలో 'నీట్' పరీక్షల అంశం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌కి నిరసనగా ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ఘటనలను ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా అభివర్ణిస్తూ, విద్యార్థులపై బలప్రయోగం చేయడం, ప్రతిపక్ష నాయకులను అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు న్యాయం చేయాలని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దాహనం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 22 (లోకల్ గైడ్ తెలంగాణ )నిన్న ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నా చేసినందుకు భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు నరేంద్ర మోడీ వైపు చూస్తుంటే మన భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశద్రోహులతో కలిసి భారతదేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తున్నారాని అన్నారు ఢిల్లీలో నీటి విద్యార్థుల కోసం ధర్నా చేస్తున్న వారు విద్యార్థుల కోసం పోరాడాలి కానీ పాకిస్తాన్ కు చైనాకు బాంగ్లాదేశ్ కు మద్దతుగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు ధర్నాలో నీటి విద్యార్థుల కోసం మాట్లాడలి కానీ ఆర్టికల్ 370 గురించి కాశ్మీర్ ఎలా ముక్కలు చేయాలి అని మాట్లాడేదాన్ని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి శాఖ తరపున మేము దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసినందుకు నిరసనగా ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు సర్పంచ్ వెలుపల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం జిల్లా కార్యదర్శి శివంగరి సతీష్ మహంతా కృష్ణ సమ్మయ్య ఈర్ల శంకర్ ఒళ్ళ తిరుపతి ఎల్లంపల్లి శ్రీనివాస్ మేకల శ్రీనివాస్ గుడ్ల సతీష్ ఉప్పు కిరణ్ మనోహర్ సతీష్ రాజు పహీం సురేందర్ అఖిల్ సందీప్ మంతెన కృష్ణ మధుకర్ అనిల్ అంజి శివ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్". జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్




హైదరాబాద్,జూలై 22(లోకల్ గైడ్ ): కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారవు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యానికి విరుద్ధం: కాంగ్రెస్ ఆందోళన



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 22: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్,



మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ అరెస్టును ఖండించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నప్పటికీ, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అనిత విజయ్, శంకర్‌కొండ సర్పంచ్ రాములు, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, ఒగ్గు మహేష్, ఖాదర్ ఖాద్రి, కాల మల్లయ్య, షర్ఫుద్దీన్, శ్రీపాల్, ఎంగల్ ప్రసాద్, అలీం, సూదిని కొండల్ రెడ్డి, జగన్, రాజు, కండి సాయి, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఫరీద్, గౌస్, కృష్ణ యాదవ్, సురేష్ నాయక్, అంజత్, నాజర్, శీను నాయక్, శ్రీధర్ నాయక్, రైమ్ కృష్ణ, కుమార్ గౌడ్, రఫీ, శివ, గోపాల్, మల్లె రఫీ, పత్య మహేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన, భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి

### బంగారు మైసమ్మ ఆలయానికి మార్బుల్ ఫ్లోరింగ్ కి రూ. 1,10,000/- లక్ష రూపాయలు అందజేత



కొత్తూర్ జులై 22 ( లోకల్ గైడ్ )ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీలో ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయం మార్బుల్ ఫ్లోరింగ్ కు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి రూ.1,10,000/- లక్ష రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. హిందూ సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని ప్రపంచంలోని పలు దేశాలు మెచ్చుకొంటాయని ఆయన చెప్పారు.అమ్మవారి ఆశీస్సులతో కొత్తూరు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇప్పల గిరి ముదిరాజ్,ఇప్పల సురేష్ ముదిరాజ్,ఇప్పల వెంకటేష్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\